నవతెలంగాణ

ఆదిలాబాద్

శనివారం | డిసెంబర్ 07, 2024 | www.navatelangana.com

పులి దాడిలో గేదె మృతి

నవతెలంగాణ-సిర్పూర్(టి)

మండలంలోని చీలపల్లి గ్రామానికి చెందిన రైతు జెల్ల నగేష్‌కు చెందిన గేదె శుక్రవారం పులి దాడిలో మృతి చెందింది. చీలపల్లి, కొత్తగూడెం గ్రామాల మధ్య అటవీ పరిసర ప్రాంతాల్లో గల గుట్ట శివారులో పశువులు మేత మేస్తుండగా మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో గేదెను పులి హత మార్చింది. ఈ మేరకు అటవీశాఖ అధికారులు ఘటన స్థలాన్ని సందర్శించి పులి దాడి చేసినట్లుగా నిర్ధారించారు.



బ్యాంక్‌లో రక్తదాన శిబిరం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 13వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని బ్యాంక్‌లో సామాజిక బాధ్యతలో భాగంగా శుక్రవారం రక్తదానం చేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. బ్రాంచ్‌లోని ఉద్యోగులు రక్తదానం చేసి ఉదారత చాటారు. సరైన సమయంలో రక్తం అందక చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని, సామాజిక బాధ్యతగా తాము రక్తదానికి ముందుకు వచ్చామని బ్యాంక్ మేనేజర్ ఉదారి కవిశ్వరాచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది రవీందర్, మణిష్ శర్మ బెజ్జంకి భరత్, సామాజిక కార్యకర్త బండారి దేవన్న ఉన్నారు.



సంక్షేమ పథం..సర్కారు హితం..!

అభివృద్ధి..సంక్షేమం ఏ ప్రభుత్వానికి ఇవి రెండు కండ్ల లాంటివి. ప్రస్తుత ప్రభుత్వం అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తూనే సంక్షేమ రంగాన్ని గాడిలో పెట్టేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ప్రజా జీవనంలో సంక్షేమ పథకాలు ముఖ్య పాత్ర పోషిస్తున్న దృష్ట్యా వీటిని సమర్థవంతంగా అమలు చేసే దిశగా అడుగులు వేస్తోంది. అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీనిచ్చిన ప్రభుత్వం వాటిని కార్యరూపంలోకి తీసుకొచ్చింది. ఇప్పటికే కొన్ని పథకాలు అమలవుతుండగా.. మిగితా వాటిని అమలు చేసే దిశగా ప్రభుత్వం యోచిస్తోంది. ఉచిత ప్రయాణం, రుణమాఫీ, ఉచిత విద్యుత్తు, గ్యాస్ రాయితీతో పాటు ఉద్యోగాల భర్తీ ద్వారా ఆయా వర్గాలకు ప్రయోజనం కల్పిస్తోంది. మిగితా పథకాల అమలు కోసమూ జనం ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడి శనివారంతో ఏడాది పూర్తికాగా.. ఆయా పథకాల అమలు తీరుతెన్నులపై ప్రత్యేక కథనం..

- ఉచిత విద్యుత్తు..గ్యాస్ రాయితీతో పేదలకు లబ్ధి
- రుణమాఫీతో కర్షకులు..ఉచిత ప్రయాణంతో అతివల్లో హర్షం
- ఉద్యోగాల భర్తీతో నిరుద్యోగుల్లో ఆనందం
- ఆరు గ్యారెంటీల అమలుతో వేలాది మందికి ప్రయోజనం
- అమ్మ ఆదర్శ పాఠశాలతో బడుల్లో సౌకర్యాల కల్పన
- మిగతా పథకాల కోసమూ ఆతృతగా ఎదురుచూపు
- రాష్ట్ర ప్రభుత్వ పాలనకు నేటితో ఏడాది పూర్తి

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం కొలువుదీరి ఏడాది కావచ్చింది. గత ప్రభుత్వానికి భిన్నంగా కాంగ్రెస్ సర్కారు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం.. వాటిని అమలు చేసే దిశగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే కొన్ని కీలక పథకాలు అమలవుతుండటంతో వేలాది మంది అర్హులకు ప్రయోజనం దక్కుతోంది. సంక్షేమ పథకాల అమలుతో పాటు పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. తొలుత అధికారంలోకి రాగానే మహాలక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తోంది. పథకం అమలులో తొలుత కొంత ఇబ్బందులు ఎదురైనా ప్రస్తుతం సాఫీగా కొనసాగుతోంది. ఆదిలాబాద్ రీజియన్ పరిధిలో రోజుకు 1.80లక్షల మంది మహిళలు బస్సుల్లో ప్రయాణం సాగిస్తున్నారు. గతంలో తొలుత వీరి సంఖ్య 1.20లక్షల వరకు ఉండగా ప్రస్తుతం 60వేల మంది అధికంగా పెరిగారు. ఉమ్మడి జిల్లాలో ఏడాదిలో 5.97కోట్ల మంది ప్రయాణం చేసినట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి.

రుణమాఫీతో ప్రయోజనం

అధికారంలోకి రాగానే రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం పేర్కొనడంతో రైతులు విశ్వసించారు. ప్రభుత్వం ఈ ఏడాది కాలంలో మూడు విడతల్లో 55వేల మంది రైతులకు రూ.600కోట్ల బ్యాంకు రుణాలను మాఫీ చేసింది. రూ.2లక్షల కంటే తక్కువగా ఉన్న వారికి మాఫీ కావడం.. రూ.2లక్షలు కలిగిన వారికి మాఫీ కావడంలో కొంత జాప్యం జరిగింది. ఈ క్రమంలో అర్హులైన రైతులు ఆందోళన చెందారు. కానీ ప్రభుత్వం ఇటీవల వారి రుణాలను కూడా మాఫీ చేయడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. కానీ కొన్ని బ్యాంకుల తప్పిదాలు.. సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన వారికి మాత్రం ఇంకా మాఫీ చేయాల్సి ఉందని తెలుస్తోంది.

ఉచిత విద్యుత్తు..గ్యాస్ రాయితీ..!

ప్రభుత్వం గృహజ్యోతి పథకం కింద ప్రతి ఒక్కరికి 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు సౌకర్యం కల్పిస్తోంది. నిర్దేశిత యూనిట్ల మేరకు విద్యుత్తు వినియోగించే వారికి జీరో బిల్లు జారీ చేస్తోంది. ఇందులో భాగంగా ఆదిలాబాద్ జిల్లాలో 2లక్షల గృహ వినియోగ విద్యుత్తు కనెక్షన్లు ఉండగా.. ఇందులో 92వేల మందికి ఈ పథకం వర్తిస్తోంది. ప్రభుత్వం ఈ పథకానికి గాను జిల్లాలో రూ.3.75కోట్లు సబ్సిడీ రూపంలో విద్యుత్తుశాఖకు చెల్లిస్తోంది. మరోపక్క వంటగ్యాస్ పథకాన్ని సైతం సమర్థవంతంగా అమలు చేస్తోంది. అర్హులైన పేదలకు వంట గ్యాస్ సిలిండర్‌ను రూ.500లకే అందజేస్తోంది. జిల్లాలో 1,97,860 గ్యాస్ కనెక్షన్లు ఉండగా..ఇందులో 33,161 మందికి ఈ పథకం ఈ సబ్సిడీ పథకం వర్తిస్తోంది. దీంతో పేదలకు వంటగ్యాస్‌పై ఆర్థిక భారం తప్పినట్లవుతోంది. మరోపక్క ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సైతం ప్రారంభించింది. ఇప్పటికే యాప్‌ను విడుదల చేసిన ప్రభుత్వం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టేందుకు అధికారులు సిద్ధమయ్యారు.





ఉద్యోగాల భర్తీతో ఆనందం..!

నిరుద్యోగులు అనేక ఏండ్ల నుంచి ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూశారు. ఈ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత గతంలో జారీ చేసిన కొన్ని నోటిఫికేషన్లకు పోటీ పరీక్షలు నిర్వహించడం.. కొత్తగా జారీ చేసి ఉద్యోగాలు కల్పించడం వంటి చర్యలకు శ్రీకారం చుట్టింది. ఫలితంగా నిరుద్యోగుల్లో ప్రభుత్వ పనితీరు హర్షం వ్యక్తమవుతోంది. ఈ ఏడాదిలోనే జిల్లాలో జిల్లాలో 296 ఉపాధ్యాయ పోస్టులు భర్తీకాగా.. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 1164 పోస్టులు భర్తీ అయ్యాయి. వీరితో పాటు 228 కానిస్టేబుల్ ఉద్యోగాలు, మరో 176వరకు గ్రూప్- 4 ఉద్యోగాలు, గురుకుల టీచర్లు, ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు, మున్సిపల్ ఉద్యోగాలు పోస్టులు భర్తీ చేయగా.. జూనియర్ అధ్యాపకులకు సంబంధించి సర్టిఫికేట్ల పరిశీలన జరగనుంది. ఇలా ఆయా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తుండటంతో నిరుద్యోగుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. మరోపక్క ప్రతి నెలా ఒకటో తారీఖు వేతనం అందజేయడంతో పాటు ఇటీవల 890 మంది ఉద్యోగుల బదిలీలు జరిగాయి. మరోపక్క ఉపాధ్యాయవర్గాల్లో 266 మంది బదిలీలు జరగ్గా 420మందికి పదోన్నతులు లభించడంతో ఉద్యోగ వర్గాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి.

అభివృద్ధి పనులకు శ్రీకారం..!

ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిని సైతం పట్టాలెక్కించేందుకు సిద్ధమవుతోంది.ఇందులో భాగంగా ఇప్పటికే నియోజకవర్గానికి రూ.10కోట్ల చొప్పున ఎస్‌డీఎఫ్ నిధులను విడుదల చేసింది. వీటితో పాటు రూ.30కోట్లతో చేపడుతున్న అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌళిక వసతులకు గాను ఇప్పటికే రూ.10కోట్లు విడుదలయ్యాయి. మరోపక్క పంచాయతీరాజ్ పరిధిలో ఇటీవల ధ్వంసమైన 589 రోడ్లకు గాను రూ.304కోట్లు మంజూరయ్యాయి. ఆర్‌అండ్‌బీ పరిధిలో 60కి.మి రోడ్లు చెడిపోవడంతో వీటి మరమ్మతులకు గాను రూ.కోటి మంజూరుచేసింది. వీటితో పాటు జిల్లాలో 678 ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించేందుకు నిధులు మంజూరుచేసింది. మరోపక్క ప్రాణహిత, పిప్రి, సదర్‌మాట్, చనక-కోర్ట తదితర ప్రాజెక్టుల కోసం నిధులు మంజూరుచేసింది. వీటితో పాటు వివిధ పనులకు సైతం నిధులు మంజూరుకు నిర్ణయం తీసుకుంది.

ఏడాది కాంగ్రెస్ పాలనలో సిర్పూర్ అభివృద్ధి శూన్యం

- ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు



నవతెలంగాణ-కాగజ్‌నగర్

ఏడాది కాంగ్రెస్ పాలనలో సిర్పూరు అభివృద్ధి శూన్యమని ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు విమర్శించారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడిచిన ఏడాదిలో నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని నిధులు విడుదల చేసి, ఎక్కడ అభివృద్ధి చేసిందో చెప్పాలని ఎమ్మెల్యే సవాల్ చేశారు. జిల్లాలో ఆశ్రమ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ జరిగి విద్యార్థులు అస్వస్థతకు గురైనా, వాంకిడి ఆశ్రమ పాఠశాలలో ఒక విద్యార్థిని చనిపోయినా ఇప్పటి వరకు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్క వారి కుటుంబాలను పరామర్శించలేదని అన్నారు. దీనిపై మంత్రి సీతక్క రాజీనామా చేయాలనే తన డిమాండ్‌కు కట్టుబడి ఉన్నానని అన్నారు. ఎమ్మెల్సీ దండె విఠల్, కాంగ్రెస్ నాయకులు తనను నియోజకవర్గంలో తిరగనివ్వమని అనడం హాస్యాస్పదంగా ఉందని, ఇది మానుకొని ప్రజల సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఈ సమావేశంలో నాయకులు కొంగ సత్యనారాయణ, ధోని శ్రీశైలం, కొప్పుల శంకర్, దూగుంట రాజన్న, దుర్గం కారు పాల్గొన్నారు.

అటవీ నర్సరీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని వివిధ అటవీ నర్సరీలో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ అన్నారు. జిల్లా అటవీశాఖ ఏవో వెంకటకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రెబ్బెన, తిర్యాణి, సిర్పూర్(టి)లోని పెదబండ ఫారెస్ట్ నర్సరీలలో పనిచేస్తున్న కార్మికులకు పెండింగులో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. తొమ్మిది నెలల నుంచి వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని, వారి కుటుంబాన్ని పోషించుకోలేక అప్పుల పాలవుతున్నారన్నారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని ఫారెస్ట్ అధికారుల దృష్టికి ఎన్ని సార్లు తీసుకెళ్లినా రేపు, మాపు అంటూ కాలయాపన చేస్తున్నారన్నారు. వేతనాలు చెల్లించని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, లేనిపక్షంలో డిఎఫ్ఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫారెస్ట్ నర్సరీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు టి.దివాకర్, ఉపాధ్యక్షుడు సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం సంఘమిత్ర, కార్మికులు శంకరమ్మ, మీనాక్షి, తార, నిర్మల పాల్గొన్నారు.

చీడపీడల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి



జైపూర్ : పంటల సాగులో నాణ్యమైన దిగుబడి కోసం పైరును ఆశించే చీడపీడల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని భీమారం మండల వ్యవసాయ అధికారి అత్తే సుధాకర్ తెలిపారు. శుక్రవారం ఎల్కేశ్వరం శివారులో సాగు చేసిన మిర్చి పంట క్షేత్రాలను సందర్శించారు. మిర్చి పైరుపై ముడుత పురుగు గుర్తించినట్లు తెలిపారు. ముడుత పురుగు నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలు వివరించి పంట కాలంలో సరైన రీతిలో యాజమాన్యం పద్ధతులు అవలంబించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ బీటీఎం విశ్వేశ్వర్‌నాథ్, ఎల్కేశ్వరం శివారు రైతులు పాల్గొన్నారు.

దేశీదారు పట్టివేత



కాగజ్‌నగర్ : మహారాష్ట్ర నుండి కాగజ్‌నగర్‌కు మోటారు సైకిల్‌పై దేశీదారు తరలిస్తున్న వ్యక్తిని పట్టుకొని అతని నుండి దేశీదారు మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ వి రవి తెలిపారు. కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన ఇమ్రాన్ నజీర్‌బేగ్ తన మోటారు సైకిల్‌పై దేశీదారు తరలిస్తుండగా పట్టుకొని అతని నుండి 198 దేశీదారు బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని, మోటారు సైకిల్‌ను కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

రిజర్వేషన్లు కల్పించేందుకు బీసీ గణన కమిషన్ ఏర్పాటు

- బీసీ డెటికెటేడ్ కమిషన్ చైర్మెన్ బూసాని వెంకటేశ్వరరావు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా బీసీ గణన కోసం ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేసిందని బీసీ డెటికెటేడ్ కమిషన్ చైర్మెన్ బూసాని వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో రిజర్వేషన్ల విషయంలో ఉమ్మడి జిల్లా బీసీ సంఘాలు, ఇతర నాయకులతో వినతులను స్వీకరించారు. ఆదిలాబాద్, ఖానాపూర్ ఎమ్మెల్యేలు పాయల శంకర్, వెడ్మ బొజ్జుపటేల్ కూడా బీసీ డెడికెటెడ్ కమిషన్ చైర్మెన్‌కు విన్నపాలు అందజేశారు. కమిషన్‌కు మొత్తం 24 వినతులు వచ్చాయి. జిల్లాకు ఆయన నేపథ్యంలో ముందుగా కలెక్టర్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీసీ డెటికెటేడ్ కమిషన్ చైర్మెన్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై అభ్యంతరాలు, సలహాలు, సూచనలు స్వీకరించేందుకు ప్రభుత్వం డెటికెటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. ఆదిలాబాద్‌తో కలిపి తొమ్మిది జిల్లాల పర్యటన పూర్తయిందన్నారు. ప్రజలు, బీసీ సంఘాలు, ప్రజాప్రతినిధులు నుంచి వినతులు స్వీకరించడం జరిగిందని, వాటిని ప్రభుత్వానికి అందిస్తామన్నారు. అదే విధంగా ఇంటింటి కుటుంబ సర్వే కూడా పూర్తయిందని, రెండు మూడు రోజుల్లో డాటా ఎంట్రీ పూర్తి అవుతుందన్నారు. రెండు నివేదికల ఆధారంగా ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్ఎస్ కార్యదర్శి బి.సైదులు, కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలదేవి ఉన్నారు.

కమిషన్ చైర్మెన్‌కు జోగు రామన్న వినతి

సర్వే పూర్తయిన తర్వాత జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న కోరారు. డిడికేటెడ్ కమిషన్ చైర్మెన్ బూసాని వెంకటేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. జనాభాలో ఎవరికీ ఇబ్బంది కలగకుండా బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, ఆ దిశగా ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకునేలా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ సమగ్ర సర్వే నివేదిక అందిన తర్వాత జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్‌లు కల్పించాలన్నారు. తమిళనాడు ప్రభుత్వం మాదిరిగా తొమ్మిదవ షెడ్యూల్‌లో ఈ అంశాన్ని చేర్చిన తర్వాతనే కేంద్రానికి నివేదిక అందించాలన్నారు. తద్వారా రిజర్వేషన్ల ప్రక్రియ సులువవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీ అభివృద్ధి అధికారి రాజలింగు, బీఆర్ఎస్ నాయకులు దాసరి రమేష్, నవతే శ్రీనివాస్, బొడగం మమత, కరుణ, ఉగ్గే విఠల్ పాల్గొన్నారు.



బీసీ రిజర్వేషన్‌కు సైకిల్ యాత్ర



నవతెలంగాణ-మంచిర్యాల

పార్లమెంట్‌లో బిసి రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెట్టాలని కోరుతూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం మంచిర్యాల నుండి లక్సెట్టిపేట వరకు సైకిల్ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశల్లో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభలో బీసీలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్నా బీసీ డిమాండ్ల పరిష్కారం కాకపోవడం బాధాకరమని, ప్రజాస్వామ్య దేశమని గొప్పగా చెప్పుకుంటున్న దేశంలో బీసీలు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్నారని తెలిపారు. జనాభా ప్రకారం అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని దేశంలో, రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా ఉద్యమాలు నడుస్తున్నప్పటికీ రాష్ట్ర జనాభాలో 7శాతం ఉన్న అగ్రవర్ణాలు, అగ్రకులాలు పాలిస్తున్నాయని తెలిపారు. దేశ జనాభాలో 60 శాతం, రాష్ట్ర జనాభాలో 56శాతం ఉన్న బీసీలు రాజ్యాధికారానికి ఆమడ దూరంలో ఉన్నారని పేర్కొన్నారు. ఇదేనా ప్రజాస్వామ్యం, ఇదేనా సామాజిక న్యాయం అని ప్రశ్నించారు. పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం వహిస్తున్న 36 పార్టీలు నుండి 32 పార్టీలు బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అనుకూలంగా ఉన్నాయని, తొమ్మిది రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీ తీర్మానాలు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపినప్పటికీ బిల్లు పెట్టకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా బీసీల న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని కోరారు. లేని పక్షంలో ఈ అంశాన్ని బీసీ సమాజం దృష్టికి తీసుకెళ్లి, బీసీ సమాజం ముందు బిజెపి ప్రభుత్వాన్ని దోషిగా నిలబెడతామని హెచ్చరించారు. సైకిల్ యాత్రలో శాఖపురి భీమేసేన్, గుమ్ముల శ్రీనివాస్, గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షుడు నైనెళ్ల నర్సయ్య, కోటేశ్వరరావు, గుమ్ముల లింగయ్య, వడ్డేపల్లి మనోహర్, గుండోజు రమేష్, కీర్తి భిక్షపతి, రాసమల్ల రాజేశ్వరి, అంకం సతీష్, రామగిరి రాజన్నచారి, ఆరే వెంకటస్వామి, నగునూరి లక్ష్మణ్, బండ సతీష్ పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : ఐటీడీఏ పీఓ

నవతెలంగాణ-నార్నూర్

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఐటిడిఏ పిఓ ఖుష్బూ గుప్తా హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని మరపగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని దేవారిగూడ టీడబ్ల్యూపీఎస్ పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. అదేవిధంగా గంగాపూర్, నాగల్‌కొండ టిడబ్ల్యూ పిఎస్ పాఠశాలను సందర్శించారు. దేవారిగూడ పాఠశాల తెరవకపోవడం గమనించారు. గంగాపూర్ పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం పెట్టకపోవడంతో మధ్యాహ్న భోజన ఏజెన్సీని రద్దు చేశారు. ఎస్జీటీ ఉపాధ్యాయుడు యశ్వంత్ విధులకు హాజరుకాకుండా తన స్థానంలో వేరే ఉపాధ్యాయుడిని నియమించినందుకు సస్పెండ్ చేశారు. తాడిహత్నూర్ ఎస్సీఆర్పికి షోకాజ్ నోటీస్ అందజేశారు. దేవారిగూడ అంగన్వాడి సెంటర్‌లో టీచర్ విధుల్లో అలసత్వం వహించినందుకు, మెనూ ప్రకారం భోజనం ఇవ్వలేనందుకు చర్యలు తీసుకోవాలని డిడబ్ల్యూఓను ఆదేశించారు.



ఏసీబీ ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఏసీబీ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఏసీబీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ కలెక్టరేట్ వరకు సాగింది. లంచం తీసుకోవడం, ఇవ్వడం నేరామంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ వినోద్ కుమార్, ఏసీబీ సీఐ స్వామి మాట్లాడుతూ అవినీతిరహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. లంచం ఇవ్వడం, తీసుకోవడం నేరమన్నారు. ఎవరైన లంచం అడిగితే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064ను సంప్రదించాలన్నారు. వారం రోజుల పాటు వారోత్సవాలు నిర్వహిస్తున్నామని, ఇందులో ఏసీబీ పని తీరుపై అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమలో హెడ్ కానిస్టేబుల్ మార్కండేయ, కానిస్టేబుళ్ల దేవేందర్, స్వామి పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఉట్నూర్

గుడిహత్నూర్ మండలంలోని మాన్కపూర్ గ్రామంలో రోడ్డు ప్రమాదం జరిగింది. శుక్రవారం ఉట్నూర్ నుంచి ఆదిలాబాద్ వెళ్తున్నా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గమనించి, తన కారును ఆపి, ఆటోలో ఇరుక్కు పోయిన వ్యక్తిని బయటికి తీయడానికి స్వయంగా ఎమ్మెల్యేనే సహాయక చర్యలు చేపట్టారు. 108 అంబులెన్సుకు సమాచారం అందించి, క్షతగాత్రుడుని మెరుగైన చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించి, మానవత్వం చాటుకున్నారు.



మిషన్ భగీరథ..మధ్యలోనే వృథా

నవతెలంగాణ-నేరడిగొండ

మండలంలోని పీచర గ్రామానికి లక్ష్మీపూర్, తిమ్మాపూర్ ఆయా గ్రామాలకు వెళ్లే మిషన్ భగీరథ నీళ్లు ఇలా లీక్ అవుతున్నాయి. వీటిని ఎవరు పట్టించు కోవడం లేదని గ్రామస్తులు బైరి సోమేష్ తెలిపారు. అంతే కాకుండా దీన్ని గమనించిన లక్ష్మీపూర్ గ్రామ పటేల్ ఆడే భీంరావ్ వెంటనే మరమ్మత్తులు చేపట్టి గ్రామాలకు నీళ్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.



ఆవిష్కరణలు అదుర్స్..!

కొత్తగా ఏదైనా కనిపెట్టాలని భావించారు. వినూత్నంగా ఆలోచించారు. చిట్టిబుర్రలోనూ గట్టి పరిజ్ఞానం ఉంటుందని నిరూపించారు. కొత్త ప్రయోగాలకు శ్రీకారం చుట్టి శనివారం వాటిని ప్రదర్శించారు. ఆదిలాబాద్ పట్టణంలోని కన్వెంట్ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్, ఇన్‌స్పైర్ మేళా ఇందుకు వేదికైంది. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ ప్రయోగాలు అధికారులు, ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల చిన్నారులను ఆలోచింపజేశాయి. నూతన ప్రయోగాలతో సైన్స్ అభివృద్ధిని కండ్లకు కట్టినట్లు చూపించిన విద్యార్థుల ప్రతిభను అధికారులు మెచ్చుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించిన కొన్ని ప్రయోగాల వివరాలు ఇవి..

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

• ఆలోచింపజేసిన విద్యార్థుల ప్రయోగాలు • ఆదిలాబాద్‌లో ఆకట్టుకున్న సైన్స్ మేళా

గుండె ఎలా పనిచేస్తుందంటే..!



ఇచ్చోడ పిపిఆర్ హైస్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థులు అక్రీత, మహిత్‌ఖానం గుండె పనిచేసే విధానాన్ని ప్రయోగ రూపంలో ఆవిష్కరించారు. గుండెలో ఉండే ఒక కండరం, దీని పని శరీరం చుట్టూ రక్తాన్ని పంప్ చేయడం, రక్త ప్రసరణ వ్యవస్థ, ధమనులు, సిరలు కేశనాళికల నెట్‌వర్క్‌ను కలిగి ఉంటుంది, ఇవి శరీరంలోని వివిధ భాగాలకు రక్తాన్ని పంపిణీ చేస్తాయి. రక్తం మిగితా అవయవాలకు ఆక్సిజన్ పోషకాలను తీసుకువెళుతుంది, ఊపిరితిత్తులకు కార్బన్ డయాక్సైడ్‌ను తీసుకువెళుతుంది. మెదడు, నాడీ వ్యవస్థ ద్వారా పంపబడిన విద్యుత్ ప్రేరణల ద్వారా గుండె శక్తిని పొందుతుంది. చివరికి గుండె నుండి రక్తాన్ని శరీరంలోని మిగిలిన భాగాలకు పంప్ చేస్తాయని విద్యార్థులు వివరించారు.

రబ్బర్ బ్యాండ్ తో మహిళకు రక్షణ..



ఆదిలాబాద్ రూరల్ మండలంలోని అంకోలి ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి యోగిత ఉమెన్ సేఫ్టీ హెయిర్ రబ్బర్ బ్యాండ్ అనే ప్రాజెక్ట్‌ను ప్రదర్శించారు. మహిళలు ఒంటరిగా ఉన్నప్పుడు, నిర్మాణుష్య ప్రదేశంలో ఉన్నప్పుడు ఈ రబ్బర్ బ్యాండ్ ఉపయోగపడేలా ప్రయోగం తయారుచేశారు. డీసీ బ్యాటరీలు, ఎమిటర్ కిట్, రిసివర్ కిట్, స్పీకర్, రబ్బరు బ్యాండ్ ఉపయోగించారు. మహిళలు ఎప్పుడైనా బయటకు వెళ్ళినప్పుడు వారు ప్రమాదాన్ని గ్రహించిన తర్వాత బటన్ నొక్కిన వెంటనే రబ్బర్ బ్యాండ్ నుంచి మన హ్యాండ్ బ్యాగ్‌లో పోలీసులు మాట్లాడినట్లుగా శబ్దం వస్తుంది. దీంతో పోకిరీలు పారిపోయే అవకాశం ఉంటుంది. ప్రమాదం బారిన పడే అవకాశం నుండి తప్పించుకోవచ్చు. ఈ పరికరం ముఖ్యంగా రేడియో ఫ్రీక్వెన్సీ పై ఆధారపడి పని చేస్తుంది. దీంట్లో మూడు భాగాలు ఉంటాయి. ఒకటి రబ్బర్ బ్యాండ్ దీనికి మహిళలు జడకు లేదా చేతికి ధరించవచ్చు. దీనికి ఉండే బటన్ నొక్కినప్పుడు ఈ పరికరం నుండి సిగ్నల్స్ రెండో భాగం అయిన రిసివర్‌కు చేరుకొని పోలీసులు వాకి టాకీలో మాట్లాడినట్లు శబ్దం వస్తుంది.

స్విచ్ నొక్కితే కరెంట్ షాక్



జైనథ్ మండలంలోని జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలు అద్వైత్రి, విద్య మహిళలను ఆపద నుండి కాపాడడానికి ఉమెన్ సేఫ్టీ డివైజర్‌ను రూపొందించారు. ప్రస్తుతం సమాజంలో మహిళలపై పెరుగుతున్న అఘాయిత్యాల దృష్ట్యా ఈ ప్రాజెక్ట్ చేపట్టారు. వీటికి ఒక కంపాక్స్ బాక్స్, బ్యాటరీ, ట్రాన్స్ ఫార్మర్, స్విచ్ ఉపయోగించారు. ఇదంతా ఒక చిన్న కంపాక్స్ బాక్స్‌లో తయారు చేశారు. మహిళలకు ఏదైనా ఆపద కలిగినప్పుడు, ఈ కంపాక్స్ బాక్స్‌పై అమర్చిన స్విచ్ నొక్కాలి. ఆతర్వాత కంపాక్స్‌కు అమర్చిన బోల్టులతో ఆ వ్యక్తికి 15 నుండి 20 సెకండ్ల పాటు షాక్ కొడుతోంది. దీంతో వెంటనే ఆ మహిళలు అక్కడి నుండి వెళ్ళిపోయి తనను తాను రక్షించుకోవచ్చు.

చెత్త శుద్ధీకరణ పరికరం



ఇచ్చోడ మండలంలోని ట్రైబల్ వెల్ఫర్ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు వినయ్, అఖిలేష్ చెత్త శుద్ధీకరణ పరికరాన్ని తయారుచేశారు. వివిధ రకాల చెత్తను సేకరించి వాటిని శుద్ధి చేయడం, వీటికి కార్డ్ బోర్డు, మోటార్స్ తదితర వాటిని ఉపయోగించారు. అయితే పాడైన కూరగాయలతో, పాడైన ఎలక్ట్రికల్ వస్తువులతో, ప్లాస్టిక్‌తో శుద్ధి చేసే ప్రక్రియను రూపొందించారు. పాడైన కూరగాయలతో బయోగ్యాస్ తయారవుతుందని పేర్కొన్నారు. అలాగే పాడైన ఎలక్ట్రికల్ వస్తువులను ముక్కలు, ముక్కలుగా చేసి పొడిగా మార్చి కెమికల్ ఫ్యాక్టరీకి పంపి కొత్త మెటీరియల్ తయారుచేసేలా నిరూపించారు.

అంబేద్కర్‌ను అవమానపరిచేలా మాట్లాడుతారా..!



నవతెలంగాణ-తాంసి

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానపరిచే విధంగా మాట్లాడితే ఎట్టి పరిస్థితుల్లో ఎవరిని సహించేది లేదని శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీఓ గడ్డం మోహన్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వెంటనే క్షమాపణ చెప్పాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మాజీ ఎంపీపీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఎంపీడీఓగా ఉన్నత పదవిలో ఉన్న వ్యక్తిగా ఒక గౌరవంతో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పూలమాల వేయడానికి ఆహ్వానిస్తే అంబేద్కర్‌పై అగౌరవంగా మాట్లాడుతూ నేను రాను నాకు టైం లేదు అంబేద్కర్ అంటే గౌరవం లేదనే విధంగా మాట్లాడటం అగౌరవ పరచడమే అన్నారు. వెంటనే క్షమాపణ చెప్పి అంబేద్కర్ పాదాలు మొక్కి పూలమాల వేయాలని డిమాండ్ చేశారు. ఎంపీడీఓ వివరిస్తూ పని భారం కారణంగానే అలా మాట్లాడటం జరిగిందే తప్ప అంబేద్కర్ అంటే మాకు కూడా గౌరవం అంటూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జాతీయ యువజన కాంగ్రెస్ ఇన్‌చార్జీ కృష్ణకు సన్మానం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా కేంద్రంలో నిర్వహించిన శక్తి అభియాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ యువజన కాంగ్రెస్ ఇన్‌చార్జీ, ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి కృష్ణను శుక్రవారం శాలువాతో నూతనంగా ఎన్నికైన జిల్లా యువజన కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు ఆయనను సన్మానించారు. అనంతరం ఆయన రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ అభ్యర్థులకు పూర్తి సహకారం అందించి, వారి గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. ఇందులో భాగంగా ఆ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉత్సాహవంతులైన వారిని గుర్తించి పార్టీ అధిష్టానంతో మాట్లాడి టికెట్లు కూడా ఇప్పించే ప్రయత్నం చేస్తానని భరోసా కల్పించారు. సన్మానించిన వారిలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, జిల్లా అధ్యక్షుడు సాయిచరణ్ గౌడ్, యువజన కాంగ్రెస్ స్టేట్ సెక్రటరీ శాంతన్‌రావు, యువజన కాంగ్రెస్ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు సమర నరసింహారెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు హర్పాత్‌ఖాన్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల నాగరాజు, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్‌రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ సుగత్ కుమార్, జైనథ్ యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాకేష్, తలమడుగు యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సాయికిరణ్ సన్మానించారు.

విద్యార్థుల హాజరు శాతం పెంచాలి

• డీఐఈఓ రవీంద్ర కుమార్

నవతెలంగాణ-నార్నూర్

ఇంటర్‌లో విద్యార్థుల హాజరు శాతం పెంచాలని డీఐఈఓ రవీంద్ర కుమార్ అధ్యాపకులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలకు సంబంధించిన అన్ని రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చి కళాశాల పేరు నిలబెట్టాలని సూచించారు. వారి వెంట సూపరింటెండెంట్ మురళీధర్, కళాశాల ప్రిన్సిపల్ వెంకట కేశవులు, అధ్యాపకులు కాంబ్లే బాలాజీ, వెంకటరమణ, పి.ఉదయ్ కుమార్, సి.నరేష్, లింగంపల్లి సుజాత, దోమకొండ సుజాత, జ్వలేందర్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-సిరికొండ

కాంగ్రెస్ మండలాధ్యక్షుడు షేక్ ఇమామ్ తల్లి అనారోగ్యంతో శుక్రవారం తెల్లవారుజామున మరణించింది. విషయం తెలుసుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నాయకులు రఘురాం, మాధవ్ పటేల్, సాజీద్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

నిర్మల్‌లోని సేయింట్ థామస్ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చక్కని నృత్యాలు చేసిన విద్యార్థులను, చిన్నారులను కలెక్టర్ అభిలాష అభినవ్ అభినందించారు.

యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా మల్లేష్ యాదవ్



నవతెలంగాణ-కడెం

ఇటీవల యూత్ కాంగ్రెస్ ఆన్‌లైన్ ఓటింగ్ నిర్వహించగా, నిర్మల్ జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా ముడికే మల్లేష్ యాదవ్ ఎన్నికయ్యారు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ఉట్నూర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ తన గెలుపుకి సహకరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మండల కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపి, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పొద్దుటూరి సతీష్‌రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బరుపటి రమేష్ వర్మ, కడెం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వాజీద్ ఖాన్, మండల కాంగ్రెస్ నాయకులు ముస్కు రాజు, తిరుపతిరెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, రాజన్న పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై కళాజాత బృందం అవగాహన



నవతెలంగాణ-ఉట్నూర్

ప్రజాపాలన, ప్రజా విజయోత్సవాలపై కళాజాత బృందం సభ్యులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం మండలంలోని దాదాపూర్, గంగాపూర్ గ్రామంలో ప్రజా పాలన, ఆరు గ్యారంటీలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం పాటల రూపంలో ప్రజలకు ప్రతిరోజు అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కళాజాత బృందం సభ్యులు ఆత్రం గోవింద్ రావు, రాథోడ్ శంకర్, ఆశిష్, నగేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

• ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



నవతెలంగాణ-ఉట్నూర్

నియోజకవర్గంలో కాంగ్రెస్ బలోపేతానికి యూత్ కాంగ్రెస్ నాయకులు అహర్నిశలు కృషి చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఇటీవల గెలుపొందిన యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఆత్రం రాహుల్ దేవ్, ఉపాధ్యక్షుడు అరికిళ్ల పరమేశ్వర్‌రావును శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం కోసం ప్రతి ఒక్క యూత్ కాంగ్రెస్ నాయకుడు కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరేలా యూత్ కాంగ్రెస్ నాయకులు కీలకపాత్ర పోషించాలన్నారు. అనంతరం యూత్ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రిమ్స్‌లో ఖాళీ పోస్టులను భర్తీచేయాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రిమ్స్‌లో ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని మహిళ సంఘం (పీఓడబ్ల్యు) ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి లక్ష్మీ అన్నారు. శుక్రవారం రిమ్స్‌ను సందర్శించి, రోగులతో మాట్లాడి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. రిమ్స్, సూపర్ స్పెషాలిటీలో సరైన వైద్యులు లేక సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన వైద్యం అందక పోవడంతో ప్రజలు తప్పని పరిస్థితిలో ప్రయివేట్ ఆస్పత్రిని ఆశ్రయిస్తున్నారని అన్నారు. దీనిని ఆసరాగా చేసుకున్న ప్రయివేట్ కార్పొరేట్ ఆస్పత్రులు ఇష్టారాజ్యంగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. టెస్టుల పేరుతో, మందుల పేరుతో ఆపరేషన్ల పేరుతో లక్షల రూపాయల బిల్లులు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలానే ప్రయివేట్ డయాగ్నొస్టిక్ సెంటర్లపై మెడికల్ మాఫియాపై ప్రయివేట్ కార్పొరేట్ ఆస్పత్రులపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రయివేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వాస్పత్రులను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు ఎస్.తారబాయి, మడావి రేణుక, మెస్రం సోను, ఎస్కే షబానా, సావిత్రబాయి, రుక్మాబాయి, సంగీత, నాయకులు సాయికుమార్, కొడుప సురేష్, మనోజ్, భీమ్‌రావ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవనం కోసం స్థలం పరిశీలన

నవతెలంగాణ-పెంచికల్‌పేట్



మండలంలోని పోతపల్లి గ్రామ పంచాయతీలో గుంట్లపేట గ్రామంలో నూతనంగా మంజూరైన అంగన్‌వాడీ కేంద్రం భవనం కోసం తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావు స్థలాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాల పక్కనే ఉన్న స్థలంలో భవన నిర్మాణం కోసం భూమిని పరిశీలించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ చంద్రమౌళి, ఐసీడీఎస్ సూపర్ వైజర్ హసీనా పరిశీలించారు.

రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రైతులు పండించిన పంటలను అమ్మేందుకు ఇబ్బందులు పడకుండా చూడాలని ఎమ్మెల్యే పాయల శంకర్ సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. శుక్రవారం వ్యవసాయ మార్కెట్ యార్డులో సోయా, పత్తి కొనుగోళ్ల ప్రక్రియను ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. తేమ విషయం, పంట విక్రయానికి యజమాని రావాలన్న నిబంధనలపై కలెక్టర్‌తో పాటు సంబంధిత అధికారులతో ఆయన ఫోన్లో మాట్లాడారు. త్వరలోనే సమస్యలు పరిష్కారమయ్యేలా చూడాలని కోరారు. ఆరుగాలం శ్రమించి పంటను పండించిన రైతు విక్రయించేందుకు కష్టాలు పడకుండా అధికారులు ముందుగా ఏర్పాట్లు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. సోయా కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అలర్ట్మెంట్ ఇవ్వాని కారణంగా ఇబ్బందులు వచ్చాయన్నారు. అధికారులు ముందస్తుగా అన్ని చూసుకోవాలని, కాగితాలు లేవు, అలర్ట్మెంట్ రాలేదని చెప్పడం సరికాదన్నారు. తేమ విషయంలో సీసీఐ అధికారులతో మాట్లాడడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి మధుకర్, బీజేపీ నాయకులు అధినాథ్ ఉన్నారు.

స్థానికత కోల్పోయిన వారిని సొంత జిల్లాలకు పంపించాలి

• టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతికుమారి



నవతెలంగాణ-సిర్పూర్(టి)

గత ప్రభుత్వ నిరంకుశ తప్పుడు నిర్ణయాల వల్ల రాత్రికి రాత్రి తీసుకువచ్చిన చీకటి జీఓ 317 ద్వారా వేలాదిగా ఉద్యోగ ఉపాధ్యాయులు తమ స్థానికతను కోల్పోయారని, స్థానికత ఆధారంగా పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో చివరికి మళ్లీ స్థానికత కోసం పోరాటం చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతికుమారి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఈడెన్ గార్డెన్ పాఠశాల ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 317 జీఓపై సబ్ కమిటీ వేయడం అభినందనీయమని, కానీ కమిటీలతో కాలయాపన చేయకుండా సబ్ కమిటీ రిపోర్టును వెంటనే తెలపాలని డిమాండ్ చేశారు. స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులందరినీ వారి స్థానిక జిల్లాలకు పంపించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎస్ఏ, యూఆర్ఎస్, కేజీబీవీ వివిధ గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న సీఆర్టీ పార్ట్ టైం ఉపాధ్యాయులందరికీ మినిమం టైమ్ స్కేల్ వర్తింప చేయాలన్నారు. గురుకుల ఉపాధ్యాయులందరికీ పారిటీ స్కేల్స్ మంజూరు చేయాలని అలాగే గతంలో పలు సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు చేశామని. గురుకులాలలో విధులు నిర్వహిస్తున్న ఎంప్లాయ్ ఫ్రెండ్లీ ప్రభుత్వంగా ఉండే ఈ స్పందించాలని ఉపాధ్యాయుల సమస్యలన్నీ పరిష్కరించాలని, గురుకులాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు పారిటీ స్కేల్ మంజూరు చేసి హెల్త్ కార్డులను మంజూరు చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఇందు రావు, జిల్లాబాధ్యులు సుభాష్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు హరీష్, భాజిఖాన్ నాయకులు పద్మజ, తేజస్వరి, స్వప్న, శ్రీనివాస్, మునీందర్, యుగంధర్, తరుణ్ పాల్గొన్నారు.

పులినా.. లేక చిరుతనా..?

• లేగ దూడను హతమార్చిన అటవీ జంతువు
• సంఘటన స్థలాన్ని పరిశీలించిన అటవీ అధికారులు





నవతెలంగాణ-కెరమెరి

మండలంలోని నిషాని గ్రామ సమీపంలోని అడవుల్లో లేగ దూడపై దాడీ చేసి హత మార్చిన సంఘటన శుక్రవారం మండలంలో కలకలం రేపింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం నిషాని గ్రామానికి చెందిన పితాంబర్‌కు చెందిన లేగ దూడను కాపారులు మేత కోసం గ్రామ సమీపంలోని అడవికి తీసుకెళ్లారు. పశువులను మేపిన కాపారులు సాయంకాలం తిరిగి ఇళ్లకు చేరుకున్నారు. లేగ దూడకు కాలు విరిగి ఉండడంతో ఇతర పశువులతో పాటు నడవలేకపోయింది. దీంతో కాపారులు సైతం వెనకాలే వస్తుందని అనుకొని లేగ దూడను అడవిలోనే వదిలేసి ఇతర పశువులను తోలుకొని ఇండ్లకు చేరారు. లేగ దూడ నడవలేక అడవిలోనే ఉండిపోయింది. లేగ దూడ ఇంటికి తిరిగి రాకపోవడంతో పితాంబర్‌తో పాటు మరి కొంతమంది గ్రామస్తులతో కలిసి శుక్రవారం అడవిలో గాలింపు చేపట్టారు. లేగ దూడ కోసం గాలింపు చేపడుతున్న సమయంలో లేగ దూడను హతమార్చి తింటుండడాన్ని గమనించిన సదరు వ్యక్తుల అరుపులకు పులి పారిపోయినట్టు గ్రామస్తులు తెలిపారు.

సంఘటన స్థలాన్ని పరిశీలించిన అటవీ సిబ్బంది

నిషాని అడవుల్లో లేగ దూడ ను పులి హత మార్చిందన్న సమాచారం తెల్సుకున్న ఎఫ్ఆర్ఓ మజారోద్దీన్ సిబ్బందితో కలిసి సంఘటన ప్రదేశాన్ని సందర్శించారు. లేగ దూడ కలేబారాన్ని పరిశీలించారు. సంఘటన స్థలంలో ఎటువంటి పాదముద్రలు కన్పించకపోవడంతో ఎటు లేగ దూడపై దాడి చేసి హత మార్చింది పెద్ద పులినా.. చిరుత పులినా లేక రేసు కుక్కలా అనేది తేల్చలేదు. లేగ దూడ కలే భరం వద్ద ఏ అటవీ జంతువుకు సంభందించిన పాదముద్రల ఆనవాళ్లు కానరాకపోవడంతో ఎలాంటి వివరాలు తెలియరలేదు. ఇట్టి విషయంపై ఏఫ్ ఆర్ఓను వివరణ కోరగా లేగ దూడ కలే భరాన్ని పరిశీలించినట్లు తెలిపారు. లేగ దూడపై దాడి చేసింది పులి కాదని తెలిపారు. పెద్ద పులి గత పక్షం రోజుల క్రితం వచ్చి వెళ్లిందన్నారు. ప్రస్తుతం ఆసిఫాబాద్ పరిసరాల్లో పులి సంచరిస్తోందన్నారు.

అడవులను సంరక్షణకు కృషి చేయాలి

అడవుల సంరక్షణకు ప్రజలు కృషి చేయాలని ఎఫ్ఆర్ఓ మజారోద్దీన్ అన్నారు. వన్య ప్రానుల సంరక్షణపై శుక్రవారం నిషాని గ్రామస్తులకు అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. అడవులను నరికి వేయవద్దని పేర్కొన్నారు. అడవుల్లో కారుచిచ్చులకు కారణమయ్యే బీడీ, సిగరెట్ లాంటివి అంటించి పడేయ వద్దని తెలిపారు. పర్యావరణ సమతుల్యంగా ఉండాలంటే వన్యప్రానులతో పాటు అడవులను కాపాడాల్సిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ అధికారులు, వెంకటి, జయప్రకాష్, లల్మా నాయక్, బీట్ ఆఫీసర్లు రామయ్య, నర్సింహా రెడ్డి, సిబ్బంది కైలాష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి

• ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే



నవతెలంగాణ-సిర్పూర్(టి)

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి సందర్శించి పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, రిజిస్టర్లు, నిత్యవసర సరుకులు నాణ్యతలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని సకాలంలో అందించాలని, వంట చేసే సమయంలో నాణ్యత గల నిత్యవసర సరుకులను, తాజా కూరగాయలను వినియోగించాలని, కాలం చెల్లిన వాటిని వినియోగించినట్లయితే తగిన చర్యలు తీసుకుంటామని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీనివాస్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శారద, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగుల సర్వీస్ రెగ్యులరైజ్ చేయాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

సర్వ శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల సర్వీసును రెగ్యులర్ చేయాలని ఎస్ఎస్ఏ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి డిమాండ్ చేశారు. గతంలో ప్రభుత్వానికి ఇచ్చిన సమ్మె నోటీస్ నేపథ్యంలో రెండు రోజుల రిలే దీక్షలో భాగంగా మొదటి రోజు కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో టీపీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్‌లో విద్య శాఖ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు మద్దతుగా మాట్లాడుతూ మీ న్యాయమైన డిమాండ్‌లను మేము అధికారంలోకి రాగానే 100 రోజుల్లో సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. సంవత్సరం పూర్తి కావస్తున్నప్పటికీ ఇచ్చిన హామీపై నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి పని చేస్తున్నప్పటికీ సర్వీసు పరిగణనలోకి తీసుకోకపోవడం ఎటువంటి ఉద్యోగ భద్రత లేకుండా ఉద్యోగుల సర్వీస్ పూర్తి కావడం దారుణం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కరించకుంటే రెండు రోజుల రిలే దీక్షల తర్వాత, ఈ నెల 9 నుండి సమ్మె చేయనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పవార్ తుకారం, కోశాధికారి బోయిని నగేష్, అధికార ప్రతినిధి పవన్, మీడియా ప్రతినిధి గేదెకార్ సంతోష్, కార్యదర్శి దుర్గం సందీప్, కె వెంకటరమణ, జిల్లా, మండల నాయకులు మహేష్, మిట్ట దేవేందర్, సత్యనారాయణ, గంధే రమేష్, రాజేష్, రాజకుమార్, చిట్ల తిరుపతి, ఆనంద్, శృతిక, స్వప్న పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలి

• ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారి

నవతెలంగాణ-సిర్పూర్(టి)

ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శుక్రవారం మండలం లోనవెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంటశాల, పరిసరాలు, రిజిస్టర్లను పరిశీలించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు కార్యచరణ ప్రకారం నాణ్యమైన విద్యా బోధనతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తెలిపారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులకు గణితమునకు సంబంధించిన ప్రశ్నలు వేసి స్వయంగా విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడం జరిగింది. ప్రతి రోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని, ఉదయం, సాయంత్రం వేళల్లో మరింతగా సాధన చేయాలని, ప్రత్యేక తరగతులలో విద్యార్థులకు కలిగిన సందేహాలను ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని, అప్పుడే 10వ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధిస్తారని తెలిపారు. అభ్యాస దీపికలలో ఇచ్చిన ప్రతి ప్రశ్నను సాధన చేయాలని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని సాధించే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖాధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అకాల వర్షం.. అపార నష్టం



నవతెలంగాన-దహెగాం

మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్లు అసలే పంటల దిగుబడి రాక తీవ్ర నిరాశతో ఉన్న రైతులకు అకాల వర్షాలు తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నాయి. శుక్రవారం మధ్యాహ్నం కురిసిన అకాల వర్షం వల్ల ఒకవైపు చేతికిచ్చిన వరి పంట తడిసిపోతుండగా మరోవైపు చేతికొచ్చిన పత్తి చెట్టు పైనే తడిసి ముద్ద అవుతుండడంతో రైతు కన్నీరు పెడుతున్నాడు. అతివృష్టి అనావృష్టి ఏదైతే నేమ్ కాలం చేస్తే నష్టపోయేదే రైతులంటూ రైతులు ఆవేదన చెందుతున్నారు. పంటలు చేతికచే దశ నుండి మబ్బులు రావడం వర్షాలు కురవడంతో చేతికొచ్చిన పంటలు తడిసి ముద్ద అవుతుండడంతో రైతుల బాధ వర్ణనాతీతమైంది. ఇప్పటికే పత్తికి సరైన మద్దతు ధర లేక గత సంవత్సరం కంటే తక్కువ రేటుకు అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొనగా కాస్త ధర విషయంలో మెరుగ్గా ఉన్న వడ్ల పరిస్థితి వర్షాల వల్ల మరోరకంగా మారిపోతుంది. వర్షాలు కాస్తంత కురవగానే కొనుగోలుదారు పూర్తిగా తడిసిన ధాన్యం లాగా ధరను అమాంతం పాతాళానికి తొక్కేసి కొనుగోలు చేయడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో రైతులు విక్రయించుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటికే ప్రభుత్వం సరైన సమయంలో రైతు భరోసా ఇవ్వకపోవడంతో పాటు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లేక రైతులు విలవిలలాడుతుండగా మూల్య నక్కపై తాటి కాయ పడ్డట్టు అకాల వర్షాలు రైతులను నట్టేట ముంచుతున్నాయి. ప్రకృతిలో ఎవరిని మోసం చేయలేని రైతు తన కష్టాన్ని నమ్ముకొని ఆరుగాలం కష్టపడి పంటను పండిస్తుంటే విత్తనం పెట్టిన నాటి నుండి మొదలుకొని పంట చేతికొచ్చి విక్రయించే వరకు అన్ని రకాల చీడపీడలు సమాజంలో రైతును అనేక రకాలుగా అడ్డుపడుతూనే వస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అన్ని రకాల ధాన్యాలకు పత్తికి గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం పరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నారు.

ఫారెస్ట్ అధికారిని కలిసిన జీఎం

నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి సూర్యనారాయణ మంచిర్యాల జిల్లా ఫారెస్ట్ అధికారి శివ్ ఆశిష్ సింగ్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జీఎం శ్రీరాంపూర్ ఏరియాలో సింగరేణి సంస్థ ఆధీనంలో ఉన్న అటవీ భూములపై కూలంకషంగా చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టేట్స్ మేనేజర్ వరలక్ష్మి పాల్గొన్నారు.

జనవరి నెలాకరుకల్లా పనులు పూర్తి కావాలి

నవతెలంగాణ-కౌటాల

జనవరి నెలాకరుకల్లా పనులు పూర్తి కావాలని ట్రాన్స్ కో ఎస్ఈ వెంకటేశ్వర్ రావు అన్నారు. శుక్రవారం కౌటాల సబ్ డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల విద్యుత్ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా కోసం కొత్తగా నిర్మిస్తున్న 132/33 కేవీ సబ్ స్టేషన్ పనులను జనవరి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ట్రాన్స్ కో ఎస్ఈ పి వెంకటేశ్వరరావు, టీఎస్ఎన్పీడీసీఎల్ డీఈ నాగరాజు ఆదేశించారు. శుక్రవారం కౌటాల సమీపంలో చింతల పాటి వద్ద నిర్మిస్తున్న 132/33 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనులను పరిశీలించారు. రూ.55 కోట్లతో కౌటాల, సిర్పూర్ టీ, బెజ్జూర్ ,చింతలమానేపల్లి మండలాల వినియోగదారులకు నిరంతర సరఫరా చేయనున్నట్లు చెప్పారు. పనులను వేగంగా చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. వారితో పాటు కౌటాల ఏడీఈ రాజేశ్వర్ ఉన్నారు.



కాళీమాతా ఆలయంలో నాయకుల పూజలు

నవతెలంగాణ-పెంచికల్ పేట్

ఉమ్మడి జిల్లా ఎంఎల్ సీ దండే విఠల్, మాధవీలత వివాహ వార్షికోత్సవం సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు పెంచికల్ పేట్ గ్రామంలో గల కాళీమాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాచకొండ కృష్ణ, సముద్రాల రాజన్న, శంకర్ గౌడ్, చంద్రమౌళి, బాపు, రమేష్, బాపూజీ, ప్రభాకర్ పాల్గొన్నారు.

టెలిమనాస్ ద్వారా విద్యార్థుల మానసిక రుగ్మతలు తొలగింపు



నవతెలంగాణ-మందమర్రి

టెలిమనాస్ ద్వారా విద్యార్థులలోని మానసిక రుగ్మతలు తొలగించే విధంగా సైకాలజిస్ట్ డాక్టర్ల ద్వారా క్లాసులు ఇప్పిస్తున్నామని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ ఆదేశానుసారం శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అధ్యక్షతన విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు రావాలని, చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని, టెలిమనాస్ ద్వారా విద్యార్థులలోని మానసిక రుగ్మతలు పోయే విధంగా సైకాలజిస్ట్ డాక్టర్ల ద్వారా క్లాసులు ఇప్పిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు స్టూడెంట్ కౌన్సిలర్లను నియమంచటం జరిగినదని, కళాశాల ఉత్తీర్ణత పెంచడానికి 90రోజుల ప్రణాళిక రూపొందించామని తల్లిదండ్రులకు తెలిపారు.

గ్రామీణ క్రీడా పోటీలకు స్థల పరిశీలన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

గ్రామీణ క్రీడా పోటీల నిర్వహణకు మండలంలోని చాందా-టి గ్రామంలో శుక్రవారం స్థల పరిశీలన చేశారు. డివైఎస్ఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ సోమయ్య ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్యామ్‌రావు, ఫిజికల్ డైరెక్టర్ రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

నవతెలంగాణ-ఆసిఫాబాద్

రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ అన్నారు. రాజ్యాంగ రచయిత బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కార్యాలయంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన నివాళ్ల లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కొంతమంది మనవాళ్ల రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర పంన్నుతున్నారన్నారు. వారి నుండి రాజ్యాంగాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇప్పటివరకు దళిత గిరిజన మైనారిటీలకు అభివృద్ధి ఫలాలు పొందడానికి కారణం రాజ్యాంగమే అని పునరుద్ఘాటించారు. బీజేపీ హయాంలో దానిని నిర్వీర్యం చేసే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. వర్ధంతి స్ఫూర్తిగా దీనిని ఐక్యంగా ఎదుర్కోవడానికి అందరూ కదలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గేడం టీకనంద్, విద్యార్థులు కిరణ్, వెంకటేష్, అభి, అంజి, కార్తీక్, రోహిత్, స్వామి పాల్గొన్నారు.

సిర్పూర్(టి) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా భవనంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళ్ల అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం పరిరక్షించాలని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని వారు చూపిన బాటలో నడిచి ఐకమత్యంతో దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలు కలిసి ఈ దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ రాజ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపించేశారు. ఈ కార్యక్రమంలో తులసీరామ్, విక్రమ్, తిరుపతి, వసంత్, దేవిదాస్, రమేష్ శివరాం పాల్గొన్నారు.



ఆసిఫాబాద్‌లో..



చింతలమానేపల్లిలో..

చింతలమానేపల్లి : మండల కేంద్రంలో పాటు, డబ్బా, బాబాసాగర్, కర్జెల్లి, గూడెం, దింద, రుద్రాపూర్, బాలాజీ అనుకొడ, గంగాపూర్, బూరెపల్లి, రాన్‌వెల్లి గ్రామాలలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతిని ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు.

వాంకిడి : మండలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని జైత్వాన్ బుద్ధవిహార్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళ అర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు ఉప్రె జయరాం, విజయ్, విలాస్, రోశన్ పాల్గొన్నారు.

పెంచికల్ పేట్ : పెంచికలపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో భారత రాజ్యాంగ రూపకర్త బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మాల మహానాడు అధ్యక్షుడు పళ్లెం పురుషోత్తం ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేకల ఇస్తారు, హనుమంతు, గుండయ్య, రవి పాల్గొన్నారు.



పెంచికల్ పేట్‌లో..

బైక్ పై నుంచి పడి మహిళ మృతి

నవతెలంగాణ-కాసిపేట



మండల కేంద్రంలోని ముత్యంపల్లి బైపాస్ రోడ్డు మహరాజుల కాలనీ స్పీడ్ బ్రేకర్ల వద్ద పల్సర్ బైక్ నుంచి కింద పడి దేవాపూర్‌కు చెందిన కుసుమ్ దేవి(33) మృతి చెందినట్లు కాసిపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు దేవాపూర్‌కు చెందిన భార్యభర్తలు సురేంద్ర సింగ్, కుసుమ్ దేవి, వారి కూతురు నాలుగేళ్ల అనన్య పల్సర్ బైక్‌పై మంచిర్యాలకు వెళ్తుండగా మార్గ మధ్యలోని ముత్యంపల్లి వద్ద సురేంద్ర సింగ్ అతివేగంగా అజాగ్రత్తగా బైక్ నడపడంతో వెనుకాల కూర్చున్న కుసుమ్ దేవి బైక్ నుంచి కింద పడి తలకు తీవ్రగాయాలయ్యాయి. దీంతో అంబులెన్స్‌లో కాసిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా వైద్యులు పరీక్షించించి కుసుమ్ దేవి మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

ప్రమాద బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నస్పూర్

శాలరీ ఖాతాలు కలిగి ఉండి ప్రమాద బీమా సౌకర్యాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని డీజీఎం పర్సనల్ అరవిందరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంకులలో సింగరేణి ఉద్యోగులకు ఏదైనా ప్రమాదం సంభవించినట్లయితే వారి కుటుంబానికి ప్రమాద బీమా అందించే మంచి ఉద్దేశంతో ఆయా బ్యాంకులలో జీతం ఖాతా కలిగిన ఉద్యోగులకు ప్రమాద బీమా వర్తించే విధంగా ఒప్పందం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు చాలామంది ఆయా బ్యాంకులకు తమ ఖాతాలను మార్చుకోవడం జరిగిందని, శ్రీరాంపూర్ ఏరియాలో 319 మంది ఉద్యోగులు ఎటువంటి ప్రమాద బీమా సౌకర్యం లేనటువంటి బ్యాంకులలో ఖాతాలు కలిగి ఉన్నారని, ఉద్యోగులు తప్పనిసరిగా వారి జీతం ఖాతాలను ప్రమాద బీమా ఒప్పందం చేసుకున్న బ్యాంకులకు మార్చుకోలేని పక్షంలో అదే విషయాన్ని తెలియపరుస్తూ సంబంధిత గని లేదా విభాగాలలో లేఖను ఇవ్వవలసిందిగా కోరారు.

హరీశ్‌రావు, కౌశిక్‌రెడ్డిని అరెస్ట్ చేయడం హేయమైన చర్య



నవతెలంగాణ-జన్నారం

బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేయడానికి వెళ్తున్న మాజీ మంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇతర బీఆర్ఎస్ నాయకులను హౌస్ అరెస్టు చేయడం హేయమైన చర్య అని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్ అన్నారు. శుక్రవారం ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో నియంత పాలన కొనసాగిస్తుందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీ స్కీంలను ప్రజలకు ఇవ్వకుండా మోసం చేస్తుందన్నారు. వాటిపై ప్రశ్నించే బీఆర్ఎస్ నాయకులను పోలీసుల చేత అణచివేయాలని చూస్తున్నారన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పాలన చేతకాకుంటే దిగిపోవాలి కానీ అక్రమంగా ప్రతిపక్ష నాయకులపై పోలీసుల చేత దాడిలు చేయించడం అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సెట్పల్లి సత్యం, అధికార ప్రతినిధి చిటిమల భరత్ కుమార్, బోర్లకుంట ప్రభుదాస్, ఫజల్ ఖాన్, శ్రీనివాస్ గౌడ్, నర్సాగౌడ్, రెడ్డి కందుకూరి ప్రభుదాస్, శ్రీధర్ పాల్గొన్నారు.

హాజరు శాతాన్ని పెంచి సంస్థ అభివృద్ధికి పాటుపడాలి



నవతెలంగాణ-మందమర్రి

హాజరు శాతాన్ని పెంచి సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్క ఉద్యోగి, అధికారి పాటుపడాలని మందమర్రి ఏరియా ఎస్ఓటు జీఎం విజయ్ ప్రసాద్ కార్మికులకి సూచించారు. సీఈఆర్ క్లబ్‌లో శుక్రవారం ఏరియాలోని కాసిపేట-01, 02 గనులలో 100 మస్టర్లు లేని గైర్హాజరు ఉద్యోగులకు మందమర్రి ఎస్ఓటు జీఎం విజయ్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఫ్యామిలీ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం మీ అందరి అదృష్టమని మీ తల్లిదండ్రులు ఉద్యోగం చేసిన సమయంలో ఉన్న కఠిన పరిస్థితులు ప్రస్తుతం లేవని, కావున ప్రతి ఒక్క ఉద్యోగి తమ హాజరు శాతాన్ని పెంచుకొని సంస్థ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని సూచించారు. సింగరేణి సంస్థ కల్పిస్తున్న సదుపాయాలు మరెక్కడ లేవని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఇప్పటి నుంచి అయినా ఉద్యోగులు ప్రతినెల 20 మస్టర్ల చేయాలని సూచించారు. కౌన్సిలింగ్‌కు 250 మందికి గాను 100 మంది గైర్హాజరు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సీఎంఓఏఐ ప్రెసిడెంట్ రమేష్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏరియా హాస్పిటల్ డాక్టర్ జయవాని, ఏఐటీయూసీ నాయకులు బానయ్య, సింగరేణి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

అటవీ జంతువుల దాడిలో 11 గొర్రెలు మృతి



నవతెలంగాణ-జన్నారం

మండలంలో అటవీ జంతువుల దాడిలో 11 గొర్రెలు మృతి చెందిన సంఘటన మండలంలోని మురిమడుగు గ్రామంలో చోటుచేసుకుంది. మురిమడుగు గ్రామంలో సందవేణి రాజంకు చెందిన గొర్రెల మందపై గురువారం రాత్రి అటవీ జంతువులు దాడి చేశాయి. ఈ దాడిలో 11 గొర్రెలు మృతి చెందినట్లు బాధితుడు తెలిపాడు. ప్రభుత్వం, అటవీశాఖ అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరాడు.

పారదర్శకంగా సింగరేణి క్వాటర్ల కేటాయింపు

నవతెలంగాణ-మందమర్రి

సింగరేణి ఎన్‌సీ డబ్ల్యూ ఏ ఉద్యోగులకు సీనియారిటి ప్రకారం పారదర్శకంగా క్వాటర్లను కేటాయించినట్లు ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యామ్ సుందర్ తెలిపారు. సిఈఆర్ క్లబ్‌లో శుక్రవారం సింగరేణి ఎన్‌సీ డబ్ల్యూ ఏ ఉద్యోగులకు క్వార్టర్ల కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్‌లో మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియాలకు కలిపి మొత్తం 99 క్వాటర్లను ప్రకటించగా వీటికి 130 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. సీనియార్టీ ప్రకారం 29 మంది ఉద్యోగులకు పారదర్శకంగా క్వార్టర్లను కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోఎస్ఓటు జీఎం విజయ్ ప్రసాద్, డీజీఎం ఐఈడి రాజన్న, డీవైపీఎం మైత్రేయ బంధు, ఒఎస్ రాజలింగు పాల్గొన్నారు.

దివ్యాంగ ఉపాధ్యాయ సంఘం ఎన్నిక

నవతెలంగాణ-మంచిర్యాల

దివ్యంగ ఉద్యోగుల, ఉపాధ్యాయ సంఘాన్ని శుక్రవారం ఎన్నికున్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నికల అధికారి మల్లేష్ మాట్లాడుతూ ప్రెసిడెంట్‌గా సీహెచ్ భాలు, సెక్రటరీలు కందుల తిరుపతిలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎన్నికైన సభ్యులు దివ్యంగా ఉద్యోగులకు అండగా ఉంటామనీ పేర్కొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు ఎప్పుడు..?

నవతెలంగాణ-జైపూర్

ముదిగుంట డీసీఎంఎస్ ధాన్యం కొనుగోలుకు ఇప్పటి వరకు అనుమతులు రాలేదు. వందలాది మంది రైతులు వరి ధాన్యం కొనుగోళ్ల కోసం ఎదురు చూస్తున్నారు. మండల పరిధిలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నెల రోజులు కావస్తున్నా ముదిగుంట డీసీఎంఎస్ కేంద్రంలో కొనుగోళ్లు ప్రారంబించడం లేదు. ఇప్పుడో అప్పుడో కొనుగోళ్ళు ప్రారంభిస్తారని ఆశిస్తున్న రైతులకు నిరాశే ఎదురవుతోంది. ఇక్కడి కొనుగోళు కేంద్రాన్ని రెన్యూవల్ చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యం చేస్తుండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డీసీఎంఎస్ సెంటర్ మినహా ఇతర కొనుగోళు కేంద్రాలు అందుబాటులో లేకపోవడంతో కొనుగోళ్ళు ఎప్పుడెప్పుడు ప్రారంభిస్తారో అని ఎదురు చూస్తున్నారు. గత రెండు సంవత్సరాల పాటు ఇక్కడి కొనుగోళు కేంద్రం ద్వార పంటలు విక్రయించుకున్న రైతులకు ఈ సారి చేదు అనుభవం ఎదురైంది. కొనుగోళు కేంద్రం రెన్యూవల్ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న తీరుపై కొనుగోళు కేంద్రం నిర్వాహకుడు జిల్లా అధికారులను కలిసినా ఫలితం లేకుండా పోయింది. ఈ విషయమై నవంబర్ 25న జిల్లా డీసీఎంఎస్ మేనేజర్‌తో పాటు జిల్లా అదనపు కలెక్టర్‌ను కలిసి కొనుగోళు కేంద్రం రెన్యూవల్ చేయాలని కోరినా అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేకుండా పోయిందని గోదారి లక్ష్మన్ తెలిపారు. కొనుగోళు కేంద్రానికి అనుమతులు ఎందుకు ఇవ్వడం లేదనే విషయంలో సంబంధిత అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వక పోవడంతో రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

• రెన్యూవల్‌కు నోచుకోని ముదిగుంట డీసీఎంఎస్ కేంద్రం



కేంద్రం ఇప్పుడెందుకు నడపడం లేదు

ఒడ్నాల రాకేష్



గత రెండు సంవత్సరాల నుండి డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఇక్కడ వరి ధాన్యం కొనుగోళు కేంద్రం నడిపిస్తున్నారు. ఈ సంవత్సరం ఎందుకు కొనుగోళ్ల నిలిపివేశారో తెలియడం లేదు. ప్రతి రోజు ఆరబోసుకోవడం సాయంత్రం టార్పాలిన్లు కప్పడం తప్పా ఈ కొనుగోళు కేంద్రంలో దాన్యం కొనుగోళ్ల ప్రారంభించకపోవడం బాధాకరం. ఇప్పుడో అప్పుడో కొనుగోళ్ల ప్రారంభించకపోతారా..? అనే సందిగ్ధంలో పండించిన పంటను కొనుగోళు కేంద్రంలో నిల్వ చేసి ప్రతి రోజు దాన్యం రాసులకు కాపలా ఉండాల్సివస్తోందని కొట్రంగి సురేష్ ఆవేధన వ్యక్తం చేశారు. రాత్రి పగలు అనకుండా కష్టపడి పండించిన పంటలు అమ్ముకోకుండా కొనుగోళు కేంద్రాల్లో నిల్వ చేసి అమ్ముకోవడం ఎప్పుడా అని ఎదురు చూడాల్సివస్తోందని బాధిత రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి తగు విధంగా చర్యలు తీసుకోవాలని శివారు రైతులు అభ్యర్థిస్తున్నారు.

కొనుగోళు కేంద్రం వెంటనే ప్రారంబించాలి

యాదనవేని రమేష్



ముదిగుంట గ్రామానికి మంజూరైన డీసీఎంఎస్ సెంటర్ ద్వార వరి ధాన్యం కొనుగోళ్ల వెంటనే ప్రారంబించాలి. ఈ కొనుగోళు కేంద్రాన్ని నమ్ముకుని పండించిన పంటను ఇక్కడికి తరలించి నెల రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు దాన్యం కొనుగోళ్ళు ప్రారంబించడం లేదు. కొనుగోళ్ల ప్రారంభించాలని నిర్వాహకులపై ఒత్తిడి తెస్తున్న క్రమంలో అధికారుల నుంచి అనుమతులు లభించడం లేదనడం తప్పా స్పష్టమైన సమాదానం ఇవ్వడం లేదు. అధికారులు ఈ విషయంలో వెంటనే స్పందించాల్సిన అవసరం ఉంది. రెండు మూడు రోజుల నుండి మబ్బులు వస్తుండటతో పాటు వర్షం పడుతున్నందున ఈ కొనుగోళు కేంద్రాన్ని నమ్ముకుని ఇక్కడ నిల్వ చేసిన దాన్యం అమ్ముకోవడమా.. మరో చోటికి తరలించడమా తెలియడం లేదు.

ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు అందలేదు

డీసీఎంఎస్ మేనేజర్ ప్రమోద్ కుమార్

ముదిగుంట డీసీఎంఎస్ సెంటర్ రెన్యూవల్ చేయడం కోసం ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు అందాల్సివుంది. ప్రతీ సీజన్‌లో కొనుగోలు కేంద్రాలు రెన్యూవల్ చేయాల్సివుంటుంది. రెన్యూవల్ చేసిన సెంటర్ నుండి కొనుగోళ్ల ప్రారంభించాల్సివుంటుంది. ముదిగుంట డీసీఎంఎస్ సెంటర్ రెన్యూవల్‌కు ఉన్నతాధికారులు అనుమతించాల్సివుంది.

అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

నవతెలంగాణ-జన్నారం

అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించుదామని అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు చిటిమల్ల భరత్ కుమార్ అన్నారు. శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు. బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాంగ ఫలాలు అందించిన మహా నాయకుడు అన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ బీసీ సంఘం జిల్లా నాయకులు కోదూరు చంద్రయ్య బోర్లకుంట ప్రభుదాస్ ముజాఫర్ అలీ ఖాన్, దాముఖ కరుణాకర్, తాళ్లపల్లి రాజేశ్వర్, ఇందయ్యా, రమేష్, నరసగౌడ్, లక్ష్మీనారాయణ, బెంజిమెన్, ప్రభుదాస్, శ్రీనివాస్‌గౌడ్, రాజన్న, ఫసియుల్లా, జనార్ధన్ ప్రభుదాస్, కుమార్ స్వామి, జంగం రవిప్రశాంత్, ప్రవీణ్ పాల్గొన్నారు.



జన్నారంలో..

లక్షెట్టిపేట : మండలంలోని రంగపేట అంబేద్కర్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో భారత రాజ్యాంగ రూపకర్త, విద్యావేత్త, బడుగు బలహీనర్గాల ఆశాజ్యోతి మహనీయుడు డా.బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రనోపాధ్యాయులు నస్పూరి తిరుపతి, టీచర్ కల్పన, అంబేద్కర్ జిల్లా సెక్రెటరీ చిప్పకుర్తి నారాయణ, మండల నాయకులు తోటపల్లి మహేందర్, దాసరి భీమయ్య, తోటపల్లి సతీష్, గ్రామ పెద్దలు, చొప్పదండి సత్తయ్య, కలమడుగు లింగయ్య, ఆశ వర్కర్ కోడిజుట్టు సునీత పాల్గొన్నారు.

కాసిపేట : మండల కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర యూత్ కార్యదర్శి రత్నం ప్రదీప్, నాయకులు నస్పూరి నర్సింగ్, రౌత్ సత్తయ్య, మేడ సమ్మయ్య, అగ్గి సత్తయ్య, రత్నం ప్రదీప్, గోలేటి స్వామి, లంక లక్ష్మణ్, అక్కెపల్లి బుగ్గ రాజు, భీమయ్య, మడావి వెంకటేశ్ పాల్గొన్నారు.

ఆదివాసుల ఆత్మబంధువు ఐఏఎస్ బీడీ చర్మ వర్ధంతి



నవతెలంగాణ-కాసిపేట

కాసిపేట మండలంలోని దేవాపూర్ కమ్యూనిటీ హాల్లో ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో అమరుడు మాజీ ఐఏఎస్ అధికారి బీడీ చర్మ వర్ధంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసి సంఘాల నాయకులు మాట్లాడుతూ బస్తర్ ప్రాంతంలో కలెక్టర్‌గా ఉండి ఆదివాసీలతో సాధారణ జీవితం గడుపుతూ వారి సంస్కృతి సాంప్రదాయాలను వారి జీవితాలను గౌరవిస్తూ ఆదివాసుల హక్కుల కోసం ప్రధానంగా పీసా చట్టం, గ్రామసభలను పకడ్బందీగా అమలు చేశారని, అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీకి ఆదివాసుల అభివృద్ధి కోసం అనేకసార్లు చర్చలు చేసి చట్టాల అమలు కోసం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. అభివృద్ధి ముసుగులో ప్రభుత్వాలు మైనింగ్ మాఫియా రాజకీయ నాయకులు ఆదివాసీల జీవితాలోచిచ్చు రేపుతున్న క్రమంలో ఐఏఎస్ అధికారిగా ఉండి కూడా ఆదివాసుల తరపున ప్రభుత్వంపై పోరాడిన మహనీయుడని గుర్తు చేశారు. ఇప్పటికైనా ఆదివాసీలంతా ఒక తాటిపై వచ్చి ఐక్యతతో పోరాడితేనే మన హక్కులు సాధించుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయక్ పోడు సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపు, రాష్ట్ర ఉపాధ్యాక్షుడు తత్రా భీంరావు, ఆదివాసీ కోలాం సేవా సంఘం జిల్లా కన్వీనర్ శాత్రం మహేష్, తుడుందెబ్బ మండల అధ్యక్షుడు సంద్ర భూమయ్య, నాయకపోడ్ సేవ సంఘం కాసిపేట సాంస్కృతిక కార్యదర్శి రెడ్డి లక్ష్మణ్, మండల ఉపాధ్యాక్షుడు సిడాం శంకర్, యకులు భోగి పోచన్న, కోవ లింగు, బేకం భగవంతరావు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

• అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్

నవతెలంగాణ-జైపూర్

మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లిస్తూ రైతులకు అందుబాటులో ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్ తెలిపారు. భీమారం మండలం పోలంపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం అకస్మికంగా సందర్శించిన ఆయన దాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలిచారు. చెన్నూర్ మండలం కిష్టంపేట్, ఆస్నాద్‌తో పాటు భీమారం మండలం పోలంపల్లి కొనుగోలు కేంద్రాలు అకస్మికంగా సందర్శించారు. ఏ గ్రేడ్ దాన్యం క్వింటాళుకు రూ. 2,320 బీ గ్రేడ్ క్వింటాళుకు రూ. 2,300 చొప్పున మద్దతు ధర చెల్లిస్తూ సన్న రకం దాన్యానికి మద్దతు ధరతో పాటుఅదనంగా రూ. 500 బోనస్ చెల్లిస్తున్నట్లు తెలిపారు. జిల్లా పరిధిలో 315 వరి దాన్యం కొనుగోలు కేంద్రాల ద్వార రైతుల నుంచి దాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. కాగా ప్రభుత్వం ప్రకటించిన విధంగా నాణ్యమైన దాన్యం మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తరలించాలని, నిబంధనల మేరకు తేమ శాతం కలిగివుండాలని, తాలు, మట్టి గడ్డలు లేకుండా చూసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు అందుబాటులో తాగు నీరు, గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు, ఎండకు ఇబ్బంది కలుగకుండా నీడలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబందిత శాఖ అధికారులతో పాటు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.



రోడ్డుపై ప్రవహిస్తున్న మురికి నీరు



నవతెలంగాణ-లక్షెట్టిపేట

మున్సిపల్ పరిధిలోని మంచిర్యాల చౌరస్తా వద్ద నుండి వెళ్లే ప్రధాన రహదారిపై గత నాలుగు రోజులుగా మురికి నీరు ప్రవహిస్తూ దుర్గంధం వెదజల్లుతోంది. అంతేకాకుండా నిత్యం రద్దీగా ఉండే రహదారిపై నీరు గుంటలాగా ఏర్పడి ప్రయాణికులకు ఇబ్బందులు అవుతుందని, ఏ సమయంలో ఎలాంటి ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితిలో ఉందని కాలనీవాసులు తెలుపుతున్నారు. మున్సిపల్ అధికారుల తీరు చాలా నిర్లక్ష్యంగా ఉందని, ఇప్పటికైనా సమస్య పరిష్కరించకుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని కాలనీవాసులు తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శన

నవతెలంగాణ-మందమర్రి

ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య శుక్రవారం సందర్శించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన డీఐఈఒ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అమరునిషా, జి శ్రీనివాస్, మంతెన రామయ్య, చంద్రకళ, జగన్మోహన్, ఈ ప్రభాకర్ పాల్గొన్నారు.

సాలన తర్బియతి మెహ్ఫిల్ విజయవంతం చేయాలి

నవతెలంగాణ-లక్షెట్టిపేట

సాలన తర్బియతి మెహఫిల్‌ను విజయవంతం చేయాలని అంజాత్ చిస్తి, ఇర్షాద్ చిస్తి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక ఎల్కే గార్డెన్‌లో ఆదివారం 8వ తేదిన ఖానాఖ-ఈ-మొహమ్మది అజ్మేరి నుస్రతి ఆధ్వర్యంలో సాలన తర్బియతి మెహ్ఫిల్‌ను నిర్వహిస్తామని వివరించారు. ఉదయం 11 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందని వ్చిన వారికి భోజన సౌకర్యం ఉంటుందని తెలిపారు. ఈ మెహ్ఫిల్ కు ముఖ్య అతిథిగా సయ్యద్ షా పీర్ మిర్ నుస్రత్ అలి ఖాద్రి చిస్తి, జామియా సలసిల్ హాజరు కానున్నారని అన్నారు.

'రియాజ్ అహ్మద్‌పై దాడి సరికాదు'

నవతెలంగాణ-నస్పూర్

మాజీ గుర్తింపు సంఘం హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్‌పై బండ బూతులు తిడుతూ, దాడికి పాల్పడడానికి ప్రయత్నిస్తున్న మడ్డి ఎల్లయ్య రౌడీయిజాన్ని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు కార్మిక సంఘాల నాయకులు ఖండించాలని హెచ్ఎంఎస్ శ్రీరాంపూర్ ఏరియా కార్యదర్శి అనిల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో 13 రోజులు రిమాండ్‌కు పోయి పది రోజులు కాకముందే మళ్లీ తన అహంకారం రౌడీయిజం శాడిజం చేస్తున్నరన్నారు. ఒక ప్రముఖ జాతీయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడిపైనే పట్టపగలు జీఎం కార్యాలయంలో ఉన్నతాధికారుల సాక్షిగా దాడికి పాల్పడుతూ తీవ్ర దుర్భాషలాడుతున్న ఏఐటీయూసీ ముసుగులో మడ్డి ఎల్లయ్య రౌడీయిజం చేస్తున్నారన్నారు. ఎల్లయ్యపై కేసు పెట్టి రౌడీషీటర్ ఓపెన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నాయకులు రాజేంద్రప్రసాద్, ఎస్ఆర్పి-1 పిట్ సెక్రెటరీ రేగుంట సందీప్, ఆర్కే సెవెన్ ఫిట్ సెక్రెటరీ చెవుల శ్రీనివాస్, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ మహేందర్, వెంకటస్వామి, రమేష్, తులా అనిల్, శ్రీనివాస్, రాధాకృష్ణ, ఎస్‌టీపీ నాయకుడు సాయి కృష్ణ, విక్రమ్ పాల్గొన్నారు.

అధికారులతో సేఫ్టీ సమీక్ష సమావేశం

నవతెలంగాణ-మందమర్రి

జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జీఎం దేవేందర్ అధ్యక్షతన శుక్రవారం అధికారులతో సేఫ్టీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెల 09 నుండి 19 వరకు నిర్వహించబోయే 55వ భద్రత పక్షోత్సవాల గురించి ప్రాజెక్ట్ ఆఫీసర్లు, ఏజెంట్లు, గని మేనేజర్లు, సేఫ్టీ ఆఫీసర్లు, ఎలక్ట్రికల్ సేఫ్టీ ఆఫీసర్లతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రత పక్షోత్సవాలలో చేబట్టబోయే కార్యక్రమాల గురించి అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, ఏరియా ప్రాజెక్ట్ ఆఫీసర్లు, ఏజెంట్లు, గని మేనేజర్లు, సేఫ్టీ ఆఫీసర్లు, ఎలక్ట్రికల్ సేఫ్టీ ఆఫీసర్లు పాల్గొన్నారు.

క్రీడల పట్ల ఆకస్తి కలిగిన విద్యార్థులను గుర్తించాలి



నవతెలంగాణ-జైపూర్

గ్రామ పంచాయతీ పరిధిలో గల ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో క్రీడాసక్తిని గుర్తించాలని స్థానిక తహసీల్దార్ వనజారెడ్డి సూచించారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించి సీఎం కప్ పోటీల్లో భాగస్వాములను చేయాలని కోరారు. ఈ మేరకు మండల పరిధిలో గల ప్రభుత్వ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు (పీఈటీ)లతో స్థానిక ఎంపీడీఓ సత్యనారాయణ, ఎస్ఐ శ్రీధర్, ఎంపీఓ శ్రీపతి బాపురావుతో కలిసి సమావేశమయ్యారు. ఈ నెల 7,8 తేదీల్లో గ్రామ పంచాయతీ స్థాయి పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించాలని తెలిపారు. అదే విధంగా ఈ నెల 9,10,11 తేదీల్లో న్విహించ తలపెట్టిన మండల స్థాయి పోటీలకు గ్రామ పంచాయతీల పరిధి విద్యార్థులను సిద్ధం చేయాలని తెలిపారు. మండల స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను జిల్లా స్థాయిలో నిర్వహించే సీఎం కప్ పోటీలకు తరలిచాలని అన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల వనభోజనం

నవతెలంగాణ-ఉట్నూర్

ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా శుక్రవారం ఉట్నూర్ ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో వన భోజన కార్యక్రమం నిర్వహించారు. దీనికి రీజియన్ మేనేజర్ సోలోమాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు కలిసి వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ కల్పన, ఎస్‌టిఐ శకుంతల, శ్రీకర్ పాల్గొన్నారు.



జాతీయస్థాయి పోటీలకు ఆదర్శ కళాశాల విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని ఆదర్శ కళాశాలకు చెందిన రామగిరి తనయే జాతీయస్థాయి అత్యపత్య పోటీలకు ఎంపికయ్యాడు. పాఠశాల ప్రిన్సిపాల్ మహేశ్వర్ విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బైపిసికి చెందిన విద్యార్థి డిసెంబర్ 24న సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాలలో జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్ పోటీల్లో గెలుపొంది జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. జనవరి 3 నుండి 5 వరకు మహారాష్ట్రలోని షేగావ్‌లో జరిగే పోటీలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బోయిని తిరుపతి, అత్యపత్య జిల్లా సెక్రెటరీ బొమ్మకంటి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.



సానుకూలంగా స్పందించకపోతే సమ్మె

- కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్ష



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే సమ్మె చేపడతామని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పడాల రవీందర్ స్పష్టం చేశారు. తమ సేవలను క్రమబద్ధీకరించడంతో పాటు పేస్కేల్ అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న ఉద్యోగులంతా తరలివచ్చి దీక్షలో కూర్చున్నారు. తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే రెగ్యులరైజ్ చేస్తామని, బేసిక్ పే అమలు చేస్తామని సీఎం హామీ ఇచ్చి ఇప్పుడు తాత్సారం చేస్తున్నారని ఆరోపించారు. కొన్ని నెలలుగా ముఖ్యమంత్రితో సహా మంత్రులను అనేకసార్లు కలిసిన తమ సమస్యకు పరిష్కారం లభించకపోవడంతో ఆందోళన చేపడుతున్నామన్నారు. తమను రెగ్యులరైజ్ చేసే వరకు ఉద్యమం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ప్రకాష్, పార్థసారథి, వెంకటి, దేవదర్శన్, వినోద్, సురేందర్, రాజన్న, నరేష్ కేశవ్, ప్రవీణ్, సోమన్న పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

యువత సన్మార్గంలో నడవాలి



నవతెలంగాణ-కాగజ్‌నగర్

యువత సన్మార్గంలో నడువాలని కాగజ్‌నగర్ టౌన్ సీఐ రాజేంద్రప్రసాద్ సూచించారు. శుక్రవారం ఆయన కాగజ్‌నగర్ పట్టణంలోని మహాత్మాజ్యోతి బాపూలే పాఠశాలలో పోలీసు కళాబృందంచే విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నూతన చట్టాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియమాలు, సైబర్ మోసాలను అరికట్టడం, గంజాయి నివారణ, సీసీ కెమెరాల ఆవశ్యకతపై కళాబృందం అవగాహన కల్పించింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఇటీవల కాలంలో సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, నేరగాళ్ల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ఎవరైనా మోసపోతే 1930 నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్థులు సహకరించేలా విద్యార్థులు సూచించాలని, యువత చెడు వ్యసనాలకు అలవాటు పడరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమేష్, కళాబృందం సభ్యులు రాంచందర్, రోహిత్, చంద్రశేఖర్, రజిత, సంఘవి పాల్గొన్నారు.

పోలీస్ ఉద్యోగంలో నూతనత్వాన్ని చాటాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



పోలీస్ ఉద్యోగంలో ఎప్పటికప్పుడు నూతనత్వాన్ని ప్రదర్శించాలని, అప్పుడే గుర్తింపు వస్తుందని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు అన్నారు. జిల్లా స్పెషల్ పార్టీ పోలీసులకు 15రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పోలీస్ శారీరక దారుఢ్యంతో పాటు వృత్తి నైపుణ్యాన్ని ఎప్పటికప్పుడు పెంపొందించుకోవాలన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను నిత్య జీవితంలో ఉపయోగించాలని, అప్పుడే ఉద్యోగంలో రాణించే అవకాశం ఉంటుందన్నారు. ప్రత్యేక పోలీస్ సిబ్బంది అందరికీ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. మొదటి దశలో 56 మందిని ఎంపిక చేశామన్నారు. వాహనాల తనిఖీలు చెక్ పోస్ట్ డ్యూటీలకు సంబంధించి నిర్దిష్ట అంశాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అడ్మిన్ పెద్దన్న, ఆర్ఐ ఎంటిఓ అంజన్న, ఆర్ఎస్ఐలు కిరణ్, సందీప్, రాజేష్, లవన్ పాల్గొన్నారు.

టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-రెబ్బెన

గోలేటిలోని తెలంగాణ భవన్‌లో తెలంగాణ బొగ్గు గనుల కాంట్రాక్టు కార్మిక సంఘం(టీబీజీకేస్) మహాసభ అంబాల ఓదెలు అధ్యక్షతన జరిగింది. దీనికి టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి, బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షులు మల్రాజ్ శ్రీనివాస్‌రావు హాజరయ్యారు. వీరి సమక్షంలో బెల్లంపల్లి ఏరియా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అంబాల ఓదెలు, ఉపాధ్యక్షులు-1 కనక ఇస్తారీ, ఉపాధ్యక్షులు-2 విజయ్, ప్రధాన కార్యదర్శిగా ధన్‌రాజు, సహాయ కార్యదర్శిగా రామగిరి వెంకటచారి, సలహాదారులుగా మారిన వెంకటేశ్వర్లు, అలవేని సంపత్ ఎన్నికయ్యారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-తాంసి

ఇటీవల మండలంలోని ఈదుల్లసావర్‌గాం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఉమేష్ అనారోగ్యంతో మృతి చెందడంతో శుక్రవారం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆడే గజేందర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి చిత్ర పటానికి పూలమాల వేసి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట మండల నాయకులు కౌడాల సంతోష్, నారాయణ, రామన్న యాదవ్, జీవన్ ఉన్నారు.

ప్రపంచ మేధావుల్లో అంబేద్కర్ ఒకరు



నవతెలంగాణ-నస్పూర్

ప్రపంచ మేధావుల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఒకరని నస్పూర్ మాల సంక్షేమ సంఘం నాయకులు అన్నారు. శుక్రవారం మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు. మున్సిపాలిటీ చైర్మన్ సురిమిళ్ల వేణు, టీం ఫౌండర్ కూన రవికుమార్, జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎల్ శ్రీనివాస్, దాసరి వెంకటరమణ అంబేద్కర్‌కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు చదివి అందులోని విషయాలు తెలుసుకుని అవగాహన పెంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు గోశిక మనోజ్‌కుమార్, కోర్ కమిటీ సభ్యులు ధోనిపెళ్లి లింగయ్య, అయిత శంకర్, తలారి రాజయ్య, తలారి లక్ష్మీనారాయణ, గుమ్మడి శ్రీనివాస్, ఐత పరమేష్, ఉపాధ్యక్షులు, ఓలపు రవి పాల్గొన్నారు.

జీఎం కార్యాలయంలో...

జీఎం కార్యాలయంలో జీఎం సూర్యనారాయణ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం సత్యనారాయణ, అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్సీ లైసెన్ ఆఫీసర్ కె కిరణ్‌కుమార్, ఏజీఎం ఫైనాన్స్ మురళీకృష్ణ, డీజీఎంలు అరవిందరావు, చిరంజీవులు, ఆనంద్‌కుమార్, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్‌రెడ్డి, పీఎం రాజేశ్వర్ పాల్గొన్నారు.

ఇచ్చోడ : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శంకర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్ర పటానికి పులా మాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ శంకర్ మాట్లాడుతూ అంబేద్కర్ న్యాయవాదిగా, ఆర్థిక, రాజకీయ, సామాజికవేత్తగా సమాజానికి ఎంతో సేవ చేశారని తెలిపారు. ప్రతి విద్యార్థి అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నతమైన చదువులు చదువుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు ప్రభాకర్‌రెడ్డి, పాముల సోమేశ్, సత్యనారాయణ, రాజేశ్వర్, జూనియర్ అసిస్టెంట్ పురుషోత్తం పాల్గొన్నారు.

సారంగాపూర్ : మండలంలోని అడెల్లి గ్రామంలో అంబేద్కర్ వర్ధంతి జరుపుకున్నారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్సి, ఎస్టి ప్రొటెక్షన్ మండల అధ్యక్షుడు సాయన్న, విలాస్‌రావు, వినీత్, సాయన్న, రాము, గంగన్న, సుమన్ పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని శుక్రవారం కాగజ్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్‌సిల్క్‌లోని ఎమ్మెల్యే నివాసంలో అంబేద్కర్ చిత్రపటానికి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు కొంగ సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి దోని శ్రీశైలం, మాజీ ఎంపీపీ కొప్పుల శంకర్, నాయకులు దూగుంట రాజన్న, దుర్గం కారు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఎంప్లాయిస్ భవన్‌లో..

రిటైర్డ్ ఎంప్లాయిస్ భవన్‌లో శుక్రవారం అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ఈ కార్యక్రమానికి హాజరై అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎం జయదేవ్ అబ్రహం, కార్యదర్శి శివప్రసాద్‌నాయర్, ట్రాన్స్‌కో ఎఇ ప్రేంకుమార్, మాలమహానాడు నాయకులు, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు. అదేవిధంగా కాగజ్‌నగర్ మండలం చింతగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ అంబేద్కర్ బాల్యంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారనీ, చదువును ఆయుధంగా మలుచుకొని దేశ ప్రజలందరూ గర్వపడేలా రాజ్యాంగాన్ని మనకు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు బడుగు శ్రీనివాస్, గులాబ్‌రావు, నరేందర్‌రావు, పండరినాథ్, మోహన్ దుర్గె, శారద పాల్గొన్నారు.



ఇచ్చోడలో..

కడెం : అంబేద్కర్ వర్ధంతిని మండల కేంద్రంతో పాటు కన్నాపూర్ గ్రామంలో నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు మల్లేశ్ యాదవ్ అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు తారి శంకర్, నచ్చన్ఎల్లాపూర్ మాజీ సర్పంచ్ బొడ్డు గంగన్న, కడెం మాజీ సర్పంచ్ చిట్యాల చిన్నయ్య, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజనర్సయ్య, సురేశ్, వెంకన్న పాల్గొన్నారు.

దండేపల్లి: అంబేద్కర్ 66 వర్ధంతి వేడుకలను ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, దళిత సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకుడు కొల్లూరి రవి, వివిధ దళిత సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ముధోల్ : ఆర్జీయూకేటీ బాసరలో ఎస్సీ ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 68వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఛాన్స్‌లర్ ఎ.గోవర్ధన్, ఐఐఎఫ్‌టి మాజీ డైరెక్టర్ మురళీధర్షన్‌తో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏవో రణధీర్ సాగి, సెల్ కన్వీనర్ డాక్టర్ అజయ్, సభ్యులు, అధ్యాపకులు, విశ్వవిద్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



కాగజ్‌నగర్‌లో..



సారంగాపూర్‌లో..



దండేపల్లిలో..

చదువుతో పాటు సైన్స్ పరిజ్ఞానమూ ముఖ్యం

- జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ ఎగ్జిబిషన్, సైన్స్ ఫెయిర్‌లో కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

విద్యార్థుల్లో సైన్స్ పరిజ్ఞానం పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. చదువుతో పాటు సైన్స్ పరిజ్ఞానం కూడా ఎంతో ముఖ్యమన్నారు. శుక్రవారం పట్టణంలోని కాన్వెంట్ స్కూల్‌లో జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ ఎగ్జిబిషన్, జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎమ్మెల్యే పాయల శంకర్‌తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలను తిలకించి తయారీ విధానం, పని చేసే విధానాల గురించి తెలుసుకుంటు వారిని అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో యోగా పోటీల్లో 3వ స్థానం పొందిన సరస్వతినగర్ జడ్పీఎస్ఎస్ విద్యార్థులు యోగా ఆసనాలు వేసి అబ్బురపరిచారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సైన్స్ ఫెయిర్‌కు జిల్లాలోని ఆయా ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులు వచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పుస్తకాల్లో ఉన్న వాటిని వాస్తవిక రూపంలో సరిచూస్తు వినూత్నంగా ఆలోచిస్తు సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు చేయాలన్నారు. పాఠశాల స్థాయి నుంచే సైన్స్ అభిరుచి పెరగాలన్నారు. ఆ దిశగా ఉపాధ్యాయులు విద్యార్థులను తయారు చేయాలన్నారు. ఉపాధ్యాయులు తలచుకుంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు. విద్యార్థులను ఏ విధంగా తయారు చేయాలో వారికి తెలుసన్నారు. ఇటీవల చేపట్టిన ఆరోగ్య పాఠశాల కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు విజయవంతంగా నిర్వహిస్తున్నారన్నారు. అదే విధంగా విద్యార్థులు సైన్స్ పరిజ్ఞానం పెంచుకునేలా కూడా పూర్తి సహకారం అందించాలన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను ప్రోత్సహించాలన్నారు. ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ జిల్లాలో సైన్స్ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. పిల్లల ఆలోచనలు, ప్రదర్శనలు చూస్తే భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. సైన్స్ లేనిదే ముందుకు సాగలేమన్నారు. ఆలోచనలకు సంకల్పం తోడైతే నూతన ఆవిష్కరణలు వస్తాయన్నారు. గతంలో ప్రధాన మంత్రి అటల్ బీహారి, ఇప్పుడు పీఎం మోడీ కూడా శాస్త్ర విజ్ఞానానికి కేంద్రం నుంచి నిధులు కేటాయిస్తున్నారన్నారు. విద్యార్థులు మరింత కష్టపడి మంచి మంచి ఆవిష్కరణలు రూపొందిస్తు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రఘురమణ, సెక్టోరియల్ అధికారి నారాయణ, డైట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ కిరణ్ కుమార్, కాన్వెంట్ స్కూల్ ప్రిన్సిపల్ మారియ రోజ్, ట్రస్మా ప్రతినిధులు రంగినేని పవన్‌రావ్, అధినాథ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమమే



నవతెలంగాణ-నస్పూర్

తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమం తీవ్రతరం చేస్తామని ఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్‌ప్రసాద్ హెచ్చరించారు. విద్యా రంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ కార్యాలయాన్ని శుక్రవారం ముట్టడించారు. అనంతరం ఏఓ రాజేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన మారినా విద్యార్థుల బతుకులు మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం కావొస్తున్నా సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవ సభలు నిర్వహిస్తున్నారు తప్ప విద్యార్థులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మాత్రం పూర్తిగా విస్మరించారని అన్నారు. ఎన్నికల్లో విద్యార్థులకు, యువతకు ఇచ్చిన హామీలను మర్చిపోయి తమ పార్టీ మేనిఫెస్టోను భగవత్ గీత, ఖురాన్, బైబిల్‌తో పోల్చిన ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చాక అది బోగస్ మేనిఫెస్టో అని నిరూపించారని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలు మొత్తంగా విడుదల చేస్తామని, బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులను మోసం చేస్తోందని అధికారంలోకి రాగానే ప్రస్తుత ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్స్ పెంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు అందిస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక మాత్రం వాగ్దానాలను పెడ చెవిన పెడుతున్నారని విమర్శించారు. వెంటనే ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి పెండింగులో ఉన్న పూర్తి ఫీజు బకాయిలకు విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా సంక్షేమ వసతి గృహల్లో విద్యార్థులు ప్రస్తుతం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని, వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఫుడ్ పాయిజన్ సంఘటనలు పునరావృతం అవ్వకుండా ఫుడ్ సేఫ్టీ అధికారులతో విధిగా తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎఫ్ నాయకులు ఆశిష్, ఆమోఘ్, రంజిత్, వాసు, సాయిక్రిష్ణ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

- ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



నవతెలంగాణ-చింతలమానేపల్లి

రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన ప్రకారంగా సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. సన్న రకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందించడం జరుగుతుందని, సన్న రకం, దొడ్డు రకం ధాన్యాన్ని వేరువేరుగా కొనుగోలు చేసి నిలువ చేసే సంచులపై వేరువేరు గుర్తులు ఉంచాలని తెలిపారు. రైతులు తాలు, దుమ్ము, తేమ శాతం లేకుండా పూర్తిగా ఎండిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడం జరిగిందని, గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచామని తెలిపారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని, నిర్ణీత సమయంలోగా ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. తహసీల్దార్ మునవర్ షరీఫ్ కార్యాలయ భవనం చాలా ఇరుకుగా ఉందని, వర్షాకాలంలో ఊరుస్తుందని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. దానికి సానుకూలంగా స్పందించిన కలెక్టర్ పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం రవీంద్రనగర్-1లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి బిక్కు, సహకార రిజిస్టార్ రబ్బాని, ఎంపీడీఓ కోట ప్రసాద్, ఎస్సై ఇస్లావత్ నరేష్, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరిహారం అందించాలి

నవతెలంగాణ-నేరడిగొండ

రైతు ఆత్మహత్య చేసుకున్న బాధిత కుటుంబానికి పరిహారం అందించాలని రైతు ఆత్మహత్యల నివారణ కమిటీ, రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న అన్నారు. శుక్రవారం



మండలంలోని వడూర్ గ్రామానికి చెందిన ఆడుముల్లా సత్యనారాయణ రైతు గత వారం రోజుల కింద తన పంట చేనులోనే పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట రైతులు రాములు, గంగన్న, పోశెట్టి ఉన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లిస్తేనే లెప్రసీ సర్వే

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

ఆశాల పెండింగ్ లెప్రసీ, పల్స్ పోలియో డబ్బులు చెల్లిస్తేనే లెప్రసీ సర్వే చేపట్టాలని ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బి. సుజాత అన్నారు. ఆశా యూనియన్ సీఐటీయూ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం శుక్రవారం సీఐటీయూ జిల్లా నాయకురాలు చంద్రకళ అధ్యక్షతన టీఎన్జీఓ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ అసెంబ్లీ శీతాకాల సమావేశాల సందర్భంగా నిర్ణీత వేతనం రూ.18వేలు చెల్లించాలని కోరుతూ డిసెంబర్ 10న చలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకుడు పోశెట్టి, విజయ, ఇంద్రమాల, అనసూయ, సుగుణ, కమల, లత పాల్గొన్నారు.



అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



నవతెలంగాణ-ఉట్నూర్

ప్రజల హక్కుల కోసం పోరాడిన జ్ఞాన యోధుడు డా.బీఆర్ అంబేద్కర్ అని ఆయన ఆశయాలను కొనసాగించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతిని కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. సబ్బండ వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడని అన్నారు. అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగాన్ని రచించి, దేశ ప్రజలకు హక్కులను కల్పించారని, బడుగు బలహీన వర్గాల ప్రజలు నేడు స్వేచ్ఛ వాయువులను పీల్చుకుంటున్నారంటే దానికి కారణం అంబేద్కర్ అని అన్నారు. భౌతికంగా అంబేద్కర్ మన నుంచి దూరమయ్యారని, కానీ ఆయన రాసిన రాజ్యాంగంలో నేటికి బ్రతికే ఉన్నారని పేర్కొన్నారు. నేటి యువత ఆ మహనీయున్ని ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు దాసండ్ల ప్రభాకర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు రాజ్యాంగాన్ని బహుకరించారు. అనంతరం బీజేపీ, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు కయ్యూమ్, రాహుల్, లాజర్, బీజేపీ నాయకులు రితేష్ రాథోడ్, రమేష్, కార్తీక్, అమర్‌నాథ్, బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ జైవంతరావు, భారత్ చవాన్, విజయ్, ప్రభాకర్, రమేష్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్ : ప్రపంచ దేశాల్లో ఏ దేశానికి లేని విధంగా గొప్ప రాజ్యాంగాన్ని భారత దేశానికి బాబాసాహెబ్ అంబేద్కర్ అందించారని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. శుక్రవారం అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ గౌస్ ఆలంతో కలిసి అంబేద్కర్ చౌక్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా సమతా సైనికల్ దళ్ క్యాడెట్లు అతిథులను మార్చ్ ఫాస్ట్ ద్వారా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే ఏ దేశంలో లేని కులాలు, మతాలు భారత దేశంలో ఉన్నాయన్నారు. అతిపెద్ద రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడని కొనియాడారు. భౌతికంగా ఆయన మన మధ్యలో లేనప్పటికి ఆయన ఆశయలకు అనుకుగుణంగా ముందుకు సాగాలన్నారు. స్వాతంత్య్రం వచ్చి 75 ఏండ్లు అయిన సమస్యలు సమస్యలుగా ఉన్నాయన్నారు. అంబేద్కర్ వారసులుగా వాటి సాధన కోసం కృషి చేయాలన్నారు.

వినూత్న ఆలోచనతో రాజ్యాంగ రచన...

జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ గౌస్ ఆలం మాట్లాడుతూ వినూత్న ఆలోచనతో అంబేద్కర్ రాజార్యంగాన్ని రచించారన్నారు. అన్ని కులాలు, మతాలు, ధర్మం అందిరికి సమానంగా హక్కులు కల్పించారని తెలిపారు. ఏ వర్గానికి కూడా తక్కువ కాకుండా రాజ్యాంగాన్ని ఇచ్చారన్నారు. రాజకీయ నాయకులు, అధికారులకు ఇందులో దిశానిర్దేశం చేశారన్నారు. 75 సంవత్సరాలుగా రాజ్యాంగం అమలవుతుందని, ఇంకా అందులోని కొన్ని వాటిని అమలు చేయాల్సి ఉందన్నారు. నేటి తరం రాజ్యాంగాన్ని బైబిల్, గీత, ఖురాన్‌గా తీసుకుంటు చదవాలన్నారు. రాజ్యాంగంలో ఎన్నో హక్కులు కల్పించారని తెలిపారు. దాన్ని రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు రత్నజాడే రజ్నాకుమార్, సమతా సైనిక్ దళ్ జిల్లా సంఘటకులు రమాకాంత్ కాంబ్లే, పట్టణ సంఘటకులు జైపాల్, వర్షవర్ధన్ వాఘ్మారే, అమ్రపాలి వాఘ్మారే, అరుణ, ధనశ్రీ పాల్గొన్నారు.

భీమ్ ఆర్మీ ఆజాద్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో...

భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భీమ్ ఆర్మీ ఆజాద్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ షకీల్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆజాద్ సమాజ్ పార్టీ కార్యాలయంలో భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా షేక్ షకీల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భీమ్ ఆర్మీ నాయకులు మహేష్ షిండే, షేక్ హర్షద్, బీఎస్పీ జిల్లా కన్వీనర్ ప్రేమ, కళబాయి, శకుంతలబాయి, శారదబాయి పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో...

బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జిల్లా అధ్యక్షులు రత్నపురం రమేష్, అసెంబ్లీ అధ్యక్షులు దుమ్మ శ్రీహరి, నాయకులు సాయన్న పాల్గొన్నారు.

మాల సంఘం ఆధ్వర్యంలో...

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌక్‌లోని అంబేద్కర్ విగ్రహానికి సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్, గౌరవాధ్యక్షులు మేకల మల్లన్న, ఉపాధ్యక్షులు ఏరా సుధీర్, జిల్లా సీనియర్ నాయకులు సింగారి అశోక్, అసోసియేట్ అధ్యక్షులు పాశం రాఘవేంద్ర, రఘు, బోండ్ల వెంకటస్వామి, సుభాష్, స్వామి, మాదాసు అర్జున్, పొచ్చన్న, లచ్చన్న, మహిళ జిల్లా ఉపాధ్యక్షురాలు మద్రి విజయ, లక్ష్మణ్ పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో...

బీసీ సంక్షేమ సంఘ భవనంలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారత రాజ్యాంగం విశిష్టత అనే పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాజ్యాంగంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ హక్కులను పొందుపరిచారన్నారు. రాజ్యాంగాన్ని సవరించారని, దాన్ని పరిరక్షించుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. రాజ్యాంగం విశిష్టతలు తెలిపేలా రచించిన పుస్తకాన్ని ప్రతి ఒక్కరూ చదవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి చిక్కాల దత్తు, కలాల శ్రీనివాస్, పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో...

బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి జోగు రామన్న అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ద్వారా నేడు ప్రతి ఒక్కరూ ఫలాలు పొందుతున్నారని జోగు రామన్న అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, అజయ్, సాజిదొద్దిన్, నారాయణ, మమత, శివ కుమార్, ప్రశాంత్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో...

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం అంబేద్కర్ చౌక్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన అందించిన సేవలను కొనియాడుతూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు నగేష్, బండారి సతీష్, శాంతన్‌రావు, చరణ్ గౌడ్, శ్రీలేక పాల్గొన్నారు.

సమతా సైనిక దళ్ ఆధ్వర్యంలో...

సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఎస్ఎస్‌డీ క్యాడెట్లు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా, పట్టణ సంఘటకులు రమాకాంత్ కాంబ్లే, జైపాల్ బాలెరావ్, రవిచంద్ర జాబాడే, శీలానంద్, హర్షవర్ధన్ వాఘ్మారే, గంగారాం, అశ్విని, అమ్రపాలి వాఘ్మారే, అరుణ, ధన శ్రీ వాఘ్మారే పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. డా.బీఆర్.అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో దళిత నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన జీవిత చరిత్రపై కవ్వాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కామ్రాజ్ వాగ్మారె, లహుదాస్, సర్కాలే శివాజీ, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నిర్మల్‌రూరల్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం నిర్మల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.సుధాకర్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ నిర్యాణం చెంది నేటికి 68 సంవత్సరాలు అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

తలమడుగు : మండలంలో డాక్టర్.బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులర్పించిన అనంతరం రాజ్యాంగ చట్టం గురించి వార్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో తలమడుగు గ్రామకమిటీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

నేరడిగొండ : మండల కేంద్రంలో మహనీయుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అనంతరం సంఘం సభ్యులు మాట్లాడుతూ అంబేద్కర్ సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నరేందర్ ఉపాధ్యక్షులు అడెల్లు, సభ్యులు నక్క మహేందర్, గాజుల గంగయ్య, గాజుల శంకర్, నారాయణస్వామి, శ్రీకాంత్, చందర్, సంజీవ్, అనిల్, అరుణ్, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గుత్పాల గ్రామంలో ...

మండలంలోని గుత్పాల గ్రామంలో రాజ్యంగా నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఒరగంటి రాజు, ఉపాధ్యక్షుడు ఊడుగుల అభిలాష్, ప్రధాన కార్యదర్శి ఒడ్డేపల్లి సురేష్, గ్రామస్తులు లింగంపల్లి సురేష్, గస్కంటి కిష్టయ్య, చుంచు రవి, సింగారం లస్మన్న, తిరుమలేష్, ఊడుగుల సురేష్, దావుల శివయ్య, చిర్ర గంగయ్య, కొండ గంగయ్య, లింగంపల్లి సుధీర్ పాల్గొన్నారు

తాంసి : బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం తాంసి, భీంపూర్ మండల కేంద్రాలతో పాటు పలు ప్రభుత్వం కార్యాలయాల్లో, కళాశాలలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులతో పాటు పలు కుల సంఘం సభ్యులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తాంసి మండల కేంద్రంలో అంబేద్కర్ వర్ధంతిని సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రైనింగ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాలవియతో పాటు తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పూలమాలవేసి నివాళులర్పించారు. అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పంచశీల జెండాను ఎగురవేయగ మాజీ సర్పంచ్ కృష్ణతో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు కుల సంఘ సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. సందర్భంగా అభిజ్ఞాన్ మాలవియా మాట్లాడుతూ అంబేద్కర్ మహా వ్యక్తిని ఆయన రాసిన రాజ్యాంగ పుణ్యమా అని కులాల వారికి సమాన రిజర్వేషన్ హక్కులు అమలవుతున్నాయి. ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడువాలని అన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు అరుణ్ కుమార్, కిరణ్, శ్రీనివాస్, అశోక్, లింబాద్రి, సృజన్, కళ్యాణ్, భగత్, నాయకులు శ్రీనివాసగౌడ్, రామన్న యాదవ్, సంతోష్, మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

నిర్మల్‌టౌన్ : అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు అంజి కుమార్‌రెడ్డి అన్నారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ట్యాంక్ బండ్ వద్ద గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి, బీజేపీ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, రాష్ట్ర నాయకులు రాంనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కమల్ నయన్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ అయ్యన్నగారి రాజేందర్, కౌన్సిలర్ శంకర్ పతి, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ కొండాజీ శ్రవణ్, సీనియర్ నాయకులు ఆడెపు సుధాకర్, రావుల రాము, మహేష్, రాజు పాల్గొన్నారు.





వడ్డెర ఓబన్న విగ్రహ ఆవిష్కరణ



నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని సుంకిడి గ్రామంలో శుక్రవారం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డెర ఓబన్న విగ్రహాన్ని ఎమ్మెల్యే అనిల్ జాదవ్, మాజీ జెడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఓబన్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆడే గజేందర్, రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు, ట్రస్ట్ చైర్మెన్ ఎత్తరి అంతయ్య, మాజీ ఎంపీపీ కళ్యాణం లక్ష్మిరాజేశ్వర్, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బోథ్ నియోజవర్గ యూత్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, వడ్డెర సంఘ అధ్యక్షుడు రాజమల్లు, మాజీ ఎంపీటీసీ వెంకన్న యాదవ్, మాజీ సర్పంచ్ మహేందర్ యాదవ్, కేదారేశ్వరరెడ్డి, రమాకాంత్, అభిరామ్‌రెడ్డి, ఆశన్న యాదవ్, వామన్, రామ్ కిషన్, నర్సింలు, ఎల్ ప్రవీణ్‌రెడ్డి, గాజుల సాంబశివ్, తిప్రి రాకేష్, చెన్నాల సాయికిరణ్, వినాయక్‌రెడ్డి, సల్ల దేవన్న, విలాస్ యాదవ్, రావుల నారాయణ వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అదనపు తరగతి గదిని ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నేరడిగొండ

మండలంలోని వెంకటపూర్ గ్రామంలో పాఠశాల మరమ్మతులు, నూతన అదనపు తరగతి గదిని రూ. 17.70 లక్షలతో నిర్మించారు. కాగా శుక్రవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని రేపటి భవిష్యత్తు వారిదేనని అన్నారు. విద్యార్థులు శ్రద్ధతో చదువుకొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్ష శుక్రవారం నాటికి 5వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ముందు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మధ్యాహ్న భోజన కార్మికులు కండ్లు మూసుకుని నిరసన తెలియజేశారు. సమస్యలు పరిష్కరించేంతవరకు రిలే నిరాహార దీక్ష విరమించబోమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొనవ్వ, రజిత, భాగ్య, చిట్యాల, లక్ష్మి, హంస, మానస, ఉమా, ప్రమీల, అన్ని మండలాల మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన



నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నిర్మల్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఉద్యోగులు నిరసన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న సమస్యలు పరిష్కరించడంలో జాప్యం చేస్తున్నారని మండిపడ్డారు.

ప్రజాపాలన విజయోత్సవాలు

నవతెలంగాణ-సారంగాపూర్

మండల కేంద్రంలోని మార్కెట్ కార్యాలయంలో, హనుమాన్ తండాలో ప్రజాపాలన విజయోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మెన్ అబ్దుల్ హది మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులకు రూ.2లక్షల లోపు రుణమాఫీతో పాటు రైతు భరోసా, రైతు బీమా, రైతు పండించిన సాన్నపడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ పంటి పథకాలు అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. అనంతరం బీఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు నిర్వహించి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజ్ మహమ్మద్, శ్రీనివాస్‌రెడ్డి, విలాస్ రావు, లక్ష్మణ్, రాజన్న, రాజు, పోతన్న, పృథ్వీరాజ్, చిన్నయ్య, డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.

పోలీస్ కంట్రోల్ డబ్బానే వారి నివాసం

- ఇద్దరు మానసిక రోగుల దయనీయ జీవనం



నవతెలంగాణ-భైంసా

కొందరి జీవన విధానాన్ని చూస్తే ఇంత దయనీయంగా బతుకుతారా అనిపిస్తుంది. భైంసా ఆర్టీసీ బస్టాండ్ వద్ద ట్రాఫిక్‌ని కంట్రోల్ చేయడానికి పోలీసులు ఉండే కంట్రోల్ డబ్బా పాతబడటంతో అందులో ఇద్దరు మానసిక రోగులు ఉంటున్నారు. కంట్రోల్ డబ్బానే వారికి ఇల్లయింది. దారిన వచ్చి పోయేవారు వారికి ఆహారాన్ని అందిస్తున్నారు. ఎక్కడి నుంచి వచ్చారు అని ప్రశ్నిస్తే ఒకసారి తమది ఆంధ్ర ప్రాంతమని, వివరాలు అడిగితే సమాధాన్ని దాటవేస్తున్నారు. ఇటువంటి మానసిక రోగుల పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ



నవతెలంగాణ-నేరడిగొండ

మండలంలోని దంశతండ రోడ్డు నిర్మాణ పనులకు కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జీ ఆడె గజేందర్ శుక్రవారం భూమిపూజ చేశారు. తన ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి రూ.5లక్షలతో రెడ్ గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రోడ్డు వేసే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఆయన వెంట మండల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

సోన్ మండలం గంజాల్ గ్రామానికి చెందిన రజితకు మంజూరైన రూ.11వేల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కును బీజేపీ నాయకులు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గంజాల్ మాజీ సర్పంచ్ నవీన్, నాయకులు నర్సయ్య, ముత్యం, గంగాసాగర్ పాల్గొన్నారు.

నేడు పోలీసుల ఆధ్వర్యంలో పాలన విజయోత్సవం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవ సంబరాలలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈనె 7న ఆదిలాబాద్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో భారీ ఎత్తున ఏర్పాటు చేయనున్న విజయోత్సవ సంబరాలలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువత పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాలలో పాల్గొనాలని పేర్కొన్నారు. పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే విజయోత్సవాలకు ప్రతి ఒక్కరూ ఆహ్వానితులేనని పేర్కొన్నారు.